# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 14, డిసెంబర్ 2024 | 16 పేజీలు





2వ పేజీలో...

## సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పూర్తి

రాష్ట్రంలో 580 ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మిస్తున్నాం

డిసెంబర్ చివరి వరకు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి

రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం

కూసుమంచి పర్యటనలో మంత్రి పొంగులేటి

### ప్రజల ప్రాణాలతో ఐటీసీ అధికారుల..

# చెలగాటం

**ఒక పక్క పొల్యూషన్, మరో పక్క వర్థాల దుర్వాసనలు**

-ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజానీకం

-శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్న ప్రజలు

-జాడలేని పొల్యూషన్ శాఖ అధికారులు

-అభివృద్ధి పేరుతో ప్రజలపై విషం జిమ్ముతున్న ఐటీసీ పీఎస్‌పీడీ ?

భద్రాచలం/సారపాక, ప్రభాతవార్త : ఆసియా ఖండంలోనే అతిపెద్ద పేపర్ తయారీ కర్మాగారంగా కొనసాగుతున్న ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ నుంచి గత వారం రోజులుగా విపరీతమైన పొల్యూషన్ విడుదల కావడంతో ఇటు బూర్గంపహాడ్ మండలం, అటు భద్రాచలం మండలాల్లోని ఐటీసీ సమీప గ్రామ ప్రజలు ఊపిరి ఆడక ఉక్కిరి బిక్కిరి అవుతున్న సంఘటనలు నెలకొన్నాయి. ముఖ్యంగా శుక్రవారం సాయంత్రం 5.30 గంటల నుంచే సారపాక ప్రాంతాన్ని పొగ మంచు

2వ పేజీలో...



## బీజాపూర్‌లో ఎదురుకాల్పులు

-ఇద్దరు మావోయిస్టులు మృతి

చర్ల : డిసెంబర్ 13, ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేంద్ర అటవి ప్రాంతంలో పోలీసులకు



2 లో..

## అడ్డగోలు నర్సరీలు... !

**కల్తీ విత్తనాలతో నష్టపోతున్న మిర్చి రైతులు**



9 లో..

జాతీయ రహదారిపై రింగ్‌రోడ్ ( డ్రోన్‌చిత్రం)



# ఢిల్లీ కళ్లుమూసుకుంది

అశ్వారావుపేట-ప్రభాతవార్త : ఏడాది క్రితం గత కెసిఆర్ సర్కార్ కుర్చీ దిగడానికి కొద్దిరోజుల ముందు అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్ తాలూకు వచ్చిన మంజూరీలకు దమాక్ లేదంటూ ప్రభాతవార్త గతంలో అనేకమార్లు చెప్పిన విషయం పాఠకులకు విదితమే. నిజానికి ఈ మహత్కార్యాన్ని మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సాధించి తెచ్చారు. ఏకంగా రూ.23కోట్ల నిధులను నాటి సిఎం ని స్వయంగా కలిసి మరీ ఒప్పించారు. ఇందులోని ఆయన ఘనతను ఎవ్వరూ కాదనడానికి వీలేలేదు. కాకపోతే ఇంజనీరింగ్ విభాగాలు, ఇతర వ్యవస్థల తుగ్లక్ నిర్ణయాల వల్ల గడచిన ఏడాది కాలంగా అశ్వారావుపేట పట్టణం ఆపసోపాలు పడుతున్నది.

**జాతీయ రహదారి నాశనమౌతున్నది**

సెంటర్ డివైడర్-సైడ్ డ్రెయిన్ పనులు ముక్కుతూ మూల్గుతూ అలా సాగుతున్నందున పట్టణ వీధులన్నీ ధ్వంసమై అధ్వాన్నంగా తయారయ్యాయి. ఇక ఖమ్మం-రాజమండ్రి జాతీయ రహదారి గురించి చెప్పేపనేలేదు. అటు దేశానికి పడమటి వాయువ్య రాష్ట్రాలనుంచి మొదలు ఇటు తూర్పు ఈశాన్య ప్రాంతాల దాకా రోజూ ఐదారువేలకు పైగా రవాణా వాహనాలు తిరిగే

2 లో..



అధికారులతో మాట్లాడుతున్న తుమ్మల

దమాక్ లేని మంజూరీలు

అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్ అస్తవ్యస్తం

విద్యుత్ స్తంభాల మార్పిడికి నిధులేవి

ఇందుకు ఇప్పుడు కోటిన్నర కావాలి

అంగుళం కదలని ఫైళ్లు

అసంపూర్తి డ్రెయిన్‌తో నరకం చూస్తున్న ప్రజలు

రింగ్‌లో సూపర్ ఎలివేషన్ తప్పదంటున్న నిపుణులు

జాతీయ స్థాయిలో రవాణా వ్యవస్థపై ప్రభావం

గుర్రాల చెర్వు రోడ్‌లో బెల్‌మౌత్స్

కొన్ని అపార్ట్‌మెంట్లకు ముప్పు

ఎన్‌హెచ్ నిబంధనల ప్రకారమే డ్రెయిన్ తీయాలన్న మంత్రి తుమ్మల

## ఢిల్లీ కళ్ళుమూసుకుంది

(మొదటి పేజీ తరువాయి..)

ఈ రహదారి నానాఛండాలంగా తయారైంది. ఏడాది కి పైగా గడిచిపోయినా డ్రెయినూ లేదు..డివైడరూ లేదు..సెంట్రల్ లైటింగ్ అంతకన్నా లేదు. ఎక్కడికక్కడ తవ్వి పారేస్తే అనకూడదుగానీ శ్మశానాలు మెరుగని పిస్తున్నాయి. ప్రజల కష్టాలు దేవుడికెరుక. ఆనాడు గానీ ఈనాడు గానీ ఎంఎల్ఎ లది లోపం కాదు. అసలు మంజూరీలే దమాక్‌లేనోడు ఇవ్వడం మూలంగా ఇలాంటి దుస్థితి వచ్చిందనే విమర్శలున్నాయి.

**విద్యుత్ వ్యవస్థను మార్చడానికి రూ.కోటిన్నర కావాలి**

భద్రాచలం–రాజమండ్రి–ఖమ్మం మార్గాల్లో డ్రెయిన్ పూర్తికావాలంటే ముందు ఈ మార్గంలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లూ మార్చాలి. ఆ పని పూర్తికాకుండా అసలు ఈ నిర్మాణాలు సాధ్యపడవు. మరి బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరిచ్చినప్పుడు కరెంట్ షిప్టింగ్ కు అయ్యే ఖర్చుని అసలు ఎస్టిమేషన్లో ప్రస్తావించనేలేదే. స్తంభాలు తరలించకుండా సివిల్ పనులు ఎలా చేస్తారో ఇంజనీర్లకు తెలియలేదంటే వీళ్ళని ఏమనాలి. వాళ్ళు అమాయకులా లేక ప్రజలను పిచ్చోళ్ళని చేస్తున్నారో తెలియదు. ఇప్పుడు అదే శిరోభారమై కూర్చుంది. విద్యుత్ వ్యవస్థ అడ్డుకాని ప్రాంతాల్లో డ్రెయిన్ నిర్మాణాలు నడుస్తున్నాయి. అవి అడ్డొచ్చిన చోట ఆపేశారు. దీంతో ఈ కొత్త మురుగు కాల్వలో మానవ వ్యర్థాలు ఎక్కడి కక్కడ కొన్నిచోట్ల పేరుకుపోయి పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే మాటల్లో చెప్పడం కుదరదు. అంతలా అసహ్యకర స్థితిలో పట్టణం క్షణమొకయుగంలా గడుపుతున్నది. ఈ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లూ మార్చాలంటే అర్జంట్‌గా రూ.కోటిన్నర కావాలి. అందుకోసం మళ్ళీ కొత్త ఎస్టిమేషన్లను విద్యుత్‌శాఖతో తయారుచేయించే ప్రయత్నాలను ఎంఎల్ఎ జారె ఆదినారాయణ బృందం ముమ్మరం చేసింది. ఐదారు మాసాలుగా ఈ ప్రయత్నాలు సాగుతున్నా.,ఆశాఖ ఉన్నతాధికారుల వద్ద ఫైళ్ళు అంగుళం కదలడంలేదని ఓ సీనియర్ నాయకుడు ప్రబాతవార్త వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శాఖ ఈ విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆయన ఆరోపించారు. ఇక్కడినుంచి కోటిన్నర అంచనాప్రతిపాదనలు బయటకు విడుదలై, అవి ఆర్అండ్‌బి కి చేరి, అక్కడ మంజూరై మళ్ళీ టెండర్ ప్రక్రియ మొదలవ్వాలి. సకాలంలో డబ్బులివ్వని ఈశాఖ పనులకు అంత తొందరగా ఎవరు ముందుకొస్తారు. పైగా 10శాతం ముందుగా పే చేసి టెండర్‌లో పాల్గొనాలి. ఇవన్నీ జరిగేవేనా.,అసలిదంతా ఆలోచిస్తే అశ్వారావుపేట భవిష్యత్తు మీద గాబరా పుడుతున్నది.

**మైనింగ్ ఫండ్ నుంచి ఎందుకు మార్చారు**

బిఆర్ఎస్ సర్కార్‌లో తొలుత మంజూరు తెచ్చుకున్నప్పుడు "జిల్లా మైనింగ్ ఫండ్(డిఎంఎఫ్)" నుంచి గ్రాంట్ ఉంది. ఇందులో పుష్కలంగా డబ్బులుంటాయి కాబట్టి ఎవరైనా ధైర్యంగా ముందుకొచ్చి పనులు చేస్తారు. కానీ అర్థాంతరంగా దాన్ని ప్లాన్ వర్క్‌కింద ఆర్అండ్‌బి కి బదలాయించేసరికి ఇందులో గుల్లసౌండ్ వల్ల కాంట్రాక్టర్లు ఉత్సాహంగా పనులు చేయలేకపోతున్నారు.

**పనులన్నీ గందరగోళమే**

పట్టణంలోని అన్ని మార్గాల్లో రహదారులు ధ్వసమై, దుబ్బదుబ్బ తో నానా అవస్థలు పడుతున్నారు. రెన్యువల్‌కోట్ కాకుండా బిటిమీద బిటి వేయమంటున్నారు. ఇది సాంకేతికంగా చాలా తప్పని నిపుణులు అంటున్నారు. గోతులపడ్డ రోడ్‌ని పూర్తిగా తవ్వేసి పూర్తి సామర్థ్యంతో స్ట్రెంక్తెన్ చేయాలి. అది లేదు. ఏదో తూతూమంత్రంగా పనికానిస్తున్నారు. డ్రెయిన్ టు డివైడర్ బిటి వేయాలి. ఇదీ మంజూరు లేదు. కాంట్రాక్టర దగ్గర స్టీల్‌కి డబ్బుల్లేవంటారొక ఇంజనీర్. అలాంటప్పుడు పనులు చేయడానికి ఎందుకొచ్చారంటూ నిలదీస్తారు పట్టణ ప్రజలు. ఒకటికాదు అంతా అస్తవ్యస్తం అధ్వాన్నం. ఇందులో ఎంఎల్ఎ ని అనడానికి ఏమీలేదు. లోపమంతా ఎసి ్టమేషన్లదే. చివరికి ఇది ఏతీరం చేరుతుందో చూడాలి.

**ఎన్‌హెచ్ నిబంధనల ప్రకారమే నడుచుకోవాలి : మంత్రి తుమ్మల**

జాతీయ రహదారి నిబంధనల ప్రకారమే నడుచుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్అండ్‌బి వారికి సూచించారు. రింగ్ రోడ్‌లో సూపర్ ఎలివేషన్ కోసం సెంటర్‌నుంచి 50 అడుగులు దాటి ప్రభుత్వ భూమి ఎంతవీలైతే అంత తీసుకుని విశాలమైన మలుపుని తీయాలనేది ఆర్అండ్‌బి ఆలోచన. వాస్తవానికి ప్రైవేటు భూములు–భూసేకరణ వంటి సమస్యలు ఎదురుకాకుండా, ఏదేని ప్రభుత్వ భూములుంటే జాతీయ రహదారుల నిబంధనల ప్రకారం, అధికారులకు పూర్తి స్వేఛ్ఛ ఉంటుంది. బహుశా "నిబంధనలు" ఇవే కావచ్చు. ఐతే అసలు నిబంధన ప్రస్తావనకు వస్తే జాతీయ రహదారుల మీద ఆర్అండ్‌బి వారు ఏ పనీచేయకూడదు. అది వేరే విషయం. అటు శ్రీనగర్‌నుంచి ఇటు గౌహతి దాకా రోజూ ఈ మార్గంలో ప్రయాణించే వేలాది భారీ వాహనాలు.,ఈ అశ్వారావ్పపేట రింగ్‌లో సునాయాసంగా టర్న్ కావడానికి ఇక్కడ సూపర్ ఎలివేషన్‌కోసం "కన్సల్టెంట్స్ సహాయంతో మంచి ఎలివేషన్ తయారవుతున్నది". ఇదిలా ఉండగా భద్రాచలం రోడ్‌లో రోడ్‌వైడెనింగ్ నేపథ్యంలో గుర్రాలచెర్వు రోడ్ ఎంట్రన్స్‌నుంచి లోపలికి 60మీటర్ల వరకూ బెల్‌మౌత్ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. నిజానికి ఈ మార్గంలోని భవంతులు రోడ్‌మీదనే ఉంటాయి. కొన్ని అపార్ట్‌మెంట్లు కూడా ఉన్నాయి. మరి వీటిభవిష్యత్తేంటో చూడాలి.

# ప్రజల ప్రాణాలతో ఐటీసీ చెలగాటం

(మొదటి పేజీ తరువాయి..)

కమ్మేసి అంధకారంలోనికి చేరుకుంది. ఐటీసీ పీఎస్‌పీడీ నుంచి విడుదలైన పొల్యూషన్‌కు వాతావరణంలో సంబవించిన మంచు తోడు అవ్వడంతో దట్టమైన పొగతో కూడిన మంచు మరోపక్కన ఐటీసీ నుంచి విడుదలయ్యే విషవాయువులు నేరుగా పొగమంచుతో కలిసి సమీప ప్రాంతాలు మొత్తం వ్యాపించడంతో ప్రజలు విషవాయువుల వాసనలను తట్టుకోలేక వాంతులు, వికారానికి లోనవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇప్పటికే అనేక మంది ప్రజలు దగ్గు ఆయాసం, జలుబులతో ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఐటీసీ సంస్థను చెందిన అధికారులు ఎటువంటి నివారణ చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. పరిస్థితి విస్మరించి ప్రజలు రోగాల భారిన పడుతున్నా పొల్యూషన్‌ను నివారించాల్సిన అధికారులు ఏ కోశాన అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనేక విమర్శలకు తావిస్తుంది. తక్షణమే పొల్యూషన్ శాఖ అధికారులు ఐటీసీ పీఎస్‌పీడీ నుంచి విడుదల అవుతున్న కాలుష్యంపై చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని, లేని పక్షంలో పొల్యూషన్ అధికారులు, ఐటీసీ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**–అభివృద్ధి పేరుతో ప్రజలపై విషం జిమ్ముతున్న ఐటీసీ పీఎస్‌పీడీ ?**

ఐటీసీ పీఎస్‌పీడీ కర్మాగారం సమీప ప్రాంత గ్రామాలను దత్తత తీసుకుని ఆ గ్రామాలకు మౌళిక వసతులు కల్పిస్తున్నామని అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్నామని ప్రచారం నిర్వహించుకుంటుంది. ఈ అభివృద్ధి ముసుగులో ప్రజల ప్రాణాలను తోడేస్తుందని, సమీప ప్రాంత గ్రామాలలలోని ప్రజలపై విషవాయువులు వెదజల్లుతుందని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ బోర్డు కర్మాగారం నుంచి విడుదలయ్యే విషవాయువుల వలన, పొల్యూషన్ వలన మనిషి ఆయుష్షును తగ్గించేస్తున్నాయని, అనేక దీర్ఘ కాలిక వ్యాధుల భారిన పడుతున్నారని ఆరోపిస్తున్నారు. తక్షణమే కర్మాగారం విషవాయువులు, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని సారపాక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పూర్తి

**కూసుమంచి, డిసెంబర్13 ( ప్రభాతవార్త)**

రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల మోడల్ ఇంటి నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించు కున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్డు, టార్పాలిన్ కవర్ ఇళ్ల ఫోటో తీసుకొని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, యాప్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ది చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల స్థాయికి చేరగానే లక్షా పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని, ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. సంక్రాంతి నాటికి కూసుమంచి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 3 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, డిసెంబర్ చివరి వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు.గతంలో దరఖాస్తు చేసుకొనని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు సమర్పించవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని మంత్రి తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఎటువంటి ఇబ్బంది రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని, 16 శాతం మేర ఈ దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని, మంత్రి ఆదేశం మేరకు డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి ఆదేశించారని, క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించి నిరుపేదలైన అర్హులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం దగ్గర మేస్త్రీ లకు వర్క్ షాప్ పెట్టి నాణ్యమైన ఇండ్ల నిర్మాణంపై శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వర్గాలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సొంత ఇళ్ళు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజాపూర్‌లో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.నేంద్ర అడవుల్లో పెద్ద సంఖ్యలో నక్సల్స్ ఉన్నట్లు నిఘా వర్గాలు బీజాపూర్ జిల్లా పోలీసులకు సమాచారం అందించారు.దీంతో పోలీసు అధికారులు సిఆర్ పిఎఫ్ బస్తర్ ఫైటర్స్ ఉమ్మడి బృందాన్ని సెర్చ్ ఆపరేషన్ కోసం పంపారు.కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మద్య ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ప్రాంతంలో అడపదడపా కాల్పులు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.ఎదురుకాల్పుల్లో మృతిచెందిన కవ్వాసి హంగా సొమద కల్ముంలపై బాసగూడ పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు నమోదయ్యాయని అన్నారు.సొమదా కల్ముపై ఆవుపల్లి పోలీసు స్టేషన్ లో శాశ్వత వారెంట్ పెండింగ్ లో ఉండగా అతనిపై లక్ష రివార్డు ఉందని కాగా తిమ్మాపూర్ అంగన్ వాడీ కార్యకర్త హత్య ఘటనలో ప్రమేయం ఉందన్నారు.ఎన్ కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు12 బోర్ సింగిల్ షాట్ గన్ కంట్రీమేట్ గన్ 5 కిలోల టిఫిన్ బాంబ్ ప్రింటర్ పర్స్ మావోయిస్టు యూనిఫాం వైర్ లెస్ సెట్ బ్యాటరీలు సాహిత్య పుస్తకాలు ఇతర వస్తువులు లభించినట్లు ఆయన తెలిపారు.

# గ్రూప్2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

**- జిల్లాలో 38 పరీక్షా కేంద్రాలు...**

**13,465 మంది అభ్యర్థులు**

*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*

డిసెంబర్ 15,16 తేదీలలో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్2 పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15, 16 తారీఖులలో జిల్లా వ్యాప్తంగా 38 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్ 2 పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 13,465 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని,



కొత్తగూడెంలో 25 పరీక్షా కేంద్రాలు, పాల్వంచలో 13 పరీక్షా కేంద్రాలలో జరగనున్న ఈ పరీక్షల కోసం మొత్తం 300 మంది అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో గుంపులుగా వుండరాదని,ఎలాంటి సభలు,సమావేశాలు,ర్యాలీలకు, మైకులు, డీజేలతో ఊరేగింపులు,ధర్నాలు,ప్రచారాలకు అనుమతి లేదని పేర్కొన్నారు.పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్,జిరాక్స్ షాపులు,స్టేషనరీ దుకాణాలు మూసివేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు,రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.అదే విధంగా పరీక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సమాధానపరచుటకే క్రీస్తు జన్మించెను







**ప్రముఖదైవజనులు రాజా హేబెల్**

**- ఘనంగా ఐక్య క్రిస్మస్ సంబరాలు**

*కల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

అంధకార సంబంధమైన ఈ లోకంలో పాపము, చీకటిలో బంధించబడి నిరాశ, నిస్పృహలతో జీవించుచున్న ప్రపంచ మానవాళికి సమాధానం అనుగ్రహించుటకే క్రీస్తు జన్మించారని ప్రముఖ దైవజనులు రాజా హేబెల్ అన్నారు. శుక్రవారం కల్లూరులో లక్కినేని వారి గ్రౌండ్ నందు ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ. ఏసోష్‌కుమార్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పాస్టర్ ఎబినేజర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐక్య క్రిస్మస్ వేడుకలకు దైవ వర్తమానికులుగా ప్రముఖ దైవజనులు రాజా హేబెల్, ముఖ్య అతిథులుగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవజనులు రాజా హేబెల్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రపంచ మానవాళికి నిత్యజీవం అనుగ్రహించుటకు జన్మించారని అన్నారు. యేసు నేనే జీవము, నేను మార్గము, నేనే సత్యమునని సత్యమును ప్రకటించి సత్యస్థాపన చేయుటకు ఈ లోకంలోకి మానవ రూపంలో వచ్చారని తెలిపారు. పాపులైన మనుషులను మారు మనస్సు, పశ్చాత్తాపం కలిగించుటకు యేసు మాదిరిగా నిలిచారని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచ పండుగ అని, పండుగ క్రీస్తును ఆరాధించుట అని, ప్రపంచంలో కరుణ, శాంతి, సమాధానం స్థాపించుటకు ఏసు జన్మించారని అన్నారు. క్రైస్తవ భక్తులకు దైవజ్ఞానం అందించడానికి ఇంతటి మహోత్తర గొప్ప కార్యాన్ని ఏపిసిసి వారు జరిపించడం ఎంతో సంతోషం అన్నారు. ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ. ఏనోష్‌కుమార్ మాట్లాడుతూ క్రైస్తవులు ఐక్యంగా శాంతి సమాధానముతో, ఏక మనస్సు, ప్రేమ కలిగి జీవిస్తూ దయామయుడైనా ఏసుక్రీస్తు ప్రభు దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. పలు గ్రామాల నుండి వచ్చిన క్రైస్తవ సమాజానికి ఐక్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులతో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆనందింపజేశాయి. ప్రత్యేక గీతాలాపనలు, క్యాండిల్ సర్వీస్, క్రిస్మస్ కేక్ కటింగ్‌తో క్రీస్తును ఆరాధిస్తూ ప్రజలందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు డాక్టర్ లక్కినేని రఘు, కట్టా అజయ్‌కుమార్, సీవ హనోక్, ప్రముఖ వైద్యులు డాక్టర్ మాధవి, డాక్టర్ అమృతరెడ్డి, ఏపిసిసి జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవ. నిర్మల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బిషప్ జల్లి జైపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ దేవిడ్ రాజు, మండల అధ్యక్షులు పాస్టర్ ఎబినేజర్, గౌరవ సలహాదారులు బ్రదర్ టి. సంజీవరావు, మండల ఉపాధ్యక్షులు పి. దయాకర్, ప్రధాన కార్యదర్శి ఎం.జాన్ పరంజ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సమర్పణ పాల్, జీవన్ కుమార్, ట్రెజరర్ మహేష్, కమిటీ సభ్యులు, పాస్టర్లు సుందర్‌రాజ్, రాజశేఖర్, దైవ సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# గాయత్రిమంత్ర పఠనంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

గాయత్రిమంత్రం పఠనంతో విద్యార్థుల్లో అపార జ్ఞాపకశక్తి పెరుగుతుందని విశ్వగాయత్రి పరివార్ కేంద్రం శాంతికుంజ్ హరిద్వార్ ప్రతినిధి తొలినాయక్, జిల్లా సమన్వయకర్త సతీశ్‌ఖండేల్‌వాల్ అన్నారు. మండలంలోని బొజ్జాయిగూడెం ఆశ్రమపాఠశాలలో గాయత్రి దీప యజ్ఞం కార్యక్రమాన్ని ఎంతో దేదీప్యమానంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాయత్రి మంత్రం మహా మంత్రమని ఈ మంత్రం నిత్యం పఠించడం వల్ల జ్ఞాపకశక్తితో పాటు ఏకాగ్రతపై పట్టుసాధిస్తారని అన్నారు. విద్యార్థులు పుట్టినరోజుల సందర్భంగా వెలిగే కొవ్వొత్తులను ఆర్పడం కాకుండా జీవంతంలో వెలుగులు నిండేలా దీపాలను వెలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు వెంకటేశ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొనగా వారందరికీ గాయత్రిపరివార్ కార్యకర్తలు యుగనిర్మాణ్ సాహిత్యం అందజేశారు.

# టీజీటీఏ అధ్యక్షుడిగా రవికుమార్ ఎన్నికపట్ల మాదిగ జేఏసీ హర్షం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ఇల్లెందు తహసిల్దార్ కోట రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన తహసిల్దార్‌ల ఆత్మీయ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాములు తదతర ముఖ్య నాయకులు ఇల్లెందు తహసిల్దార్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. మృదుస్వభావి, సహనశీలి, విధినిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో ముందుకు వెళ్తారని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో మరిన్ని పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు

# పునీత నిర్మల మాత దేవాలయ వార్షికోత్సవం

*జూలూరుపాడు, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*




మండల కేంద్రంలో శుక్రవారం రోమన్ కేథలిక్ మిషన్ సంఘము నిర్మల మాత దేవాలయ ప్రతిష్ఠ 23 వ వార్షికోత్సవ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఖమ్మం కతోలిక బిషప్ రెవరెండ్ సగిలి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘ సభ్యులు ఆయన ను ప్రధాన రహదారిపై పూలు చల్లుతూ కోలాట నృత్యాలతో ఊరేగించారు. అనంతరం జరిగిన దివ్య బలి పూజ కార్య క్రమం నిర్వహించి దైవ సందేశాన్ని అందించారు.భక్తులకు ఆశీర్వాదాలు ఇచ్చారు. ఈ కార్య క్రమ స్థానిక విచారణ గురువులు ఫాదర్ శౌరి బందనాథం నేతృత్వంలో నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి గురువులు జ్వాన్నెస్,శ్రీకాంత్, జయానంద్,ధనరాజ్ (ఓ సీ డి),తుడుం థామస్, మేదర జయరాజు,కొరివి థామస్,రేమాండ్, ఇమ్మనుయేలు,జోజీ,సంఘ సభ్యులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.

# ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

*జూలూరుపాడు, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

అనారోగ్యం వలన మనస్తాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జూలూరుపాడు మండలంలోని పాపకొల్లు గ్రామంలో జరిగినది. వివరాల్లోకి వెళితే జూలూరుపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దయానందం కథనం ప్రకారం... పాపకొల్లు గ్రామానికి చెందిన బత్తుల రాజేష్ (25) గత నాలుగు సంవత్సరముల క్రితం మోటార్ సైకిల్ పై నుంచి కిందపడి ఖాళీ మడిమ భాగంలో తీవ్ర గాయం అవ్వడం వలన అప్పటినుండి అట్టి నొప్పితో బాధపడుతున్నాడు నొప్పి ఎంతకు తగ్గకపోవడంతో నొప్పి బాధ తాళలేక చనిపోతా అంటూ చెబుతుండగా కుటుంబ సభ్యులు ధైర్యం చెబుతూ వస్తున్నారు గాయం వలన పెళ్లి కూడా కావడం లేదని ఒంటరితనాన్ని భరించలేక మద్యానికి బానిస అయినాడు ఈ క్రమంలోనే గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంటి బయట రేకుల షెడ్డు దూలానికి ఉరి పెట్టుకుని వేలాడుతుండడాన్ని గమనించి కుటుంబ సభ్యులు కిందికి దించి చూడగా అప్పటికే బత్తుల రాజేష్ మృతి చెంది ఉన్నాడు. తనకున్న అనారోగ్య సమస్యల వలన, పెళ్లి కావడం లేదని విషయాల గురించి మనోవేదనకు గురై తన కుమారుడు మరణించినాడని మృతుడి తండ్రి అబ్బాయ్య తండ్రి పేరు ముత్యాలు ఫిర్యాదు ఇవ్వగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడమైనది

# పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ

*జూలూరుపాడు, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని భీమ్లా తండా బోజ్యా తండా గ్రామాలలోని విద్యార్థులకు శుక్రవారం రాక్ స్టార్ సేవ్స్ యూత్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో యూత్ జనరల్ సెక్రటరీ బాదావత్ అశోక్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నవీన్ రాథోడ్ యూత్ వ్యవస్థా పక అధ్యక్షుడు సునావత్ మోహన్ నాయక్ ధర్మరాజుల వెంకటనారాయణ అరిగెల నరసింహారావు పాల్గొన్నారు






# తేనెటీగల పెంపకం యూనిట్ ఇప్పించడానికి కృషి చేస్తా

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు తేనెటీగల పెంపకం కుటీర పరిశ్రమలుగా నెలకొల్పుకొనిజీవనధారం పెంపొందించుకోవడానికి వెసులుబాటు కల్పించుకుంటే తప్పనిసరిగా ఐటీడీఏ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం రాత్రి తేనెటీగల పెంపకం గురించి మెలకువలు తెలుసుకోవడానికి రీసెర్చ్ సెంటర్ కు వెళ్లి వచ్చిన గిరిజన యువతి యువకులు తన చాంబర్లో కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం మరియు వై టి సి ద్వారా తేనెటీగల పెంపకం గురించి మూడు రోజుల శిక్షణ తీసుకున్న గిరిజన యువతీ యువకులు కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శివ ఆధ్వర్యంలో వైటీసీలో జరిగిన తేనెటీగల పెంపకం శిక్షణలో ఆయన తెలియజేసిన మెలకువలు పూర్తిస్థాయిలో అర్థం



చేసుకొని అలాగే అగ్రికల్చర్ రీసెర్చ్ విజయరామ్ ఏలూరు జిల్లాలో ఉన్న సెంటర్ను సందర్శించి తేనెటీగల పెంపకం యొక్క ప్రాముఖ్యత గురించి, తేనెను ఎలా సేకరించాలో సైంటిస్టుల ద్వారా అడిగి తెలుసుకున్నారని, పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్న గిరిజన యువతి యువకులు సొంతంగా తేనెను సేకరించి మార్కెటింగ్ చేసుకుంటే పి ఎం ఈ జి బి ద్వారా తేనెటీగల పెంపకం యూనిట్ ఇప్పించడానికి కృషి చేస్తానని, గిరిజనులు సేకరించే తేనెకు మార్కెట్లో మంచి ఆదరణ ఉందని, అందుకు గిరిజన యువతి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తేనెటీగల పెంపకం జరుపుకుంటే సేకరించిన తేనెను ఐటీడీఏ కార్యాలయంలో, మరియు ఐటీడీఏ ప్రాంగణంలోని మ్యూజియంలో అమ్మకాలు జరుపుకోవడానికి అనుమతులు ఇస్తానని, తేనెటీగల పెంపకం కుటీర పరిశ్రమ నెలకొల్పుకున్నవారికి లైసెన్సులు ఇప్పించడమే గాక తేనెటీగలు పెంచుకోవడానికి ప్రతి యూనిట్ సభ్యులకు ఐదు బాక్సుల చొప్పున అందించి సేకరించిన తేనెను మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తానని, దీనిని గిరిజన యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ, హార్టికల్చర్ సైంటిస్ట్ లక్ష్మీనారాయణమ్మ, ఆర్గానిక్ కోఆర్డినేటర్ శివ, 21 మంది యువతి, యువకులు పాల్గొన్నారు.



## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రిష్ణా జిల్లా గన్నవరం మండలంకు చెందిన కస్తాల వెంకట ప్రకాష్ రూ.1,00,116లు సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం వచ్చిన ఈయన ముందుగా విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి శ్రీస్వామి వారి మహాలడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. విరాళం సమర్పించినప్పుడు దేవస్థాన ముఖ్యఅర్చకుడు కోటి విష్ణువర్ధన్ఆచార్యులు, ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గుంజా శ్రీనివాస్‌లు ఉన్నారు.

## కార్మిక శ్రేయస్సును ఇనుమడింపజేయండి

**-డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి**

*సారపాక, ప్రభాతవార్త :*



రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా తాజా మాజీ గవర్నర్ మరియు భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి శుక్రవారం సారపాక ఐటిసి నూతన యూనిట్ హెడ్ గా బాధ్యతలు స్వీకరించిన శైలేంద్ర సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. రాములవారి శాలువా కప్పి సన్మానించారు.శైలేంద్ర సింగ్ నేతృత్వంలో ఐటిసి పిఎస్పీడీ యూనిట్ మరింతగా అభివృద్ధి చెందాలని, కార్మిక శ్రేయస్సు ఇనుమడించాలని డా.బూసిరెడ్డి ఆకాంక్షించారు. స్థానికులుగా తమ సంపూర్ణ సహాయ సహకారాలు కంపెనీకి ఎల్లవేళలా అందిస్తామని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి వెల్లడించారు.

## తహసిల్దార్ అసోసియేషన్ జిల్లా సెక్రటరిగా మామిడి అశోక్‌కుమార్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ టీజీటీఏ జనరల్ సెక్రటరిగా దుమ్ముగూడెం మండలానికి చెందిన తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ ఎంపికయ్యారు. టీజీటీఏ, జిల్ల రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం కొత్తగూడెంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొని టీజీఆర్ఎస్ఏ ఆవశ్యకత, గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం గురించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబుతున్న నిర్ణయాన్ని సమావేశంలో స్వాగతించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కే.రవికుమార్ (ఇల్లందు తహసిల్దార్)తో పాటు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్‌ను జిల్లా జనరల్ సెక్రటరిగా సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గాన్ని పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది అభినందించారు.



## క్యాన్సర్ బాధితులానికి వసుధ చేయూత

*భద్రాచలం డిసెంబర్ 13, ప్రభాతవార్త :*



క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత నందించింది. పినపాక మండలం జానంపేట కు చెందిన దాట్ల ఉషారాణి క్యాన్సర్ తో బాధపడుతుండగా ఆర్థిక సహకారం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజునును సంప్రదించారు. ఈ క్రమంలో ఈ విషయాన్ని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో బాధిత మహిళ కూతురైన నీలిమకు రూ.10వేల విలువైన చెక్కును భద్రాచలంలో క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, భద్రాద్రి దేవస్థానం విశ్రాంత కార్యనిర్వహణాధికారి వేగేశ్న రామకృష్ణంరాజు అందించారు. ఆర్థిక సహాయం అందించిన ఆ వసుధ ఫౌండేషన్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

**-మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు, కటాయిగూడెం గ్రామాల మధ్య ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తుండగా దుమ్ముగూడెం పోలీసులు శుక్రవారం స్వాధీన పరుచుకున్నారు. దుమ్ముగూడెం ఎస్సై వెంకటప్పయ్య తన సిబ్బందితో కలిసి ములకపాడు, కాటాయిగూడెం గ్రామాల మధ్య వాహన

తనిఖీలు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఆంధ్ర మీదుగా దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం రహదారిపై ద్విచక్రవాహనంపై ఒక మైనర్ బాలుడు వస్తుండగా ద్విచక్రవాహనాన్ని ఆపి పోలీసులు తనిఖీ చేశారు. మైనర్ బాలుడి వద్ద బ్యాగులో సుమారు 2.5 కేజీల గంజాయిని గుర్తించి స్వాధీన పరుచుకున్నారు. స్వాధీన పరుచుకున్న గంజాయి ఆ మైనర్ బాలుడు ద్విచక్రవాహాన్ని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈయనపై పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తూ అప్పుల పాలవుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ తోట మల్ల రమకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నకరికంటి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారం చేపట్టాక దానిని విస్మరిస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా కోడుగుడ్డు ధర మార్కెట్లో రూ.7పలుకుతుంటే ప్రభుత్వం రూ.5 చెల్లిస్తుందని ఆ డబ్బులు కూడా సమయానికి ఇయ్యక 8 నెలలుగా పెండింగ్లో పెడుతుందని విమర్శించారు. ప్రభుత్వ అధికారులు స్పందించి మధ్యాహ్న భోజన కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మిడ్ డే మీల్స్, సిఐటియు నాయకురాలు ఉన్నారు.

## వలస ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు మంజూరు చెయ్యాలి

**-టిజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు**

*చర్ల, ప్రభాతవార్త :*

చత్తీస్‌గఢ్ నుండి వలస వచ్చి ఏజన్సీ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న వలస గిరిజనులకు కులధృవీకరణ పత్రాలు మంజూరు చెయ్యాలని టిజెఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.శుక్రవారం బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మట్లాడారు.ఎన్నో ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వీరు కుల ధృవీకరణ సర్టిఫికెట్ రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి పిల్లల చదువుల పరిస్థితి అగమ్యగోచరంగా మారాయని అన్నారు.చర్లలో డిగ్రీ కళాశాల మంజూరు కృషిచేస్తున్నామని ఇప్పటికే ఫైల్ ముఖ్యమంత్రి టేబుల్ వద్దకు చేరిందని అన్నారు.డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్థుల కల నెరవేరనుందని అన్నారు.పోలవరం మంపు ప్రాంతం అని ఆంధ్రలో కలిపిన ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలని అన్నారు.ఏజన్సీ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారానికి టిజెఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బరగడ దేవదానం, డివిజన్ పార్టీ నాయకులు రేపాక రామారావు, రఘునాధపాలెం మండల కార్యదర్శి ఉన్నం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ క్రీడలకు ఎంపికైన వారికి అభినందన

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం ప్రముఖ 4ట్యూన్ జిమ్ నిర్వహకుల సమన్వయంతో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ వారి సారథ్యంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ క్రీడాపోటీలలో అత్యున్నత ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో ఎన్నిక అవ్వడంతో పాటుగా బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను శుక్రవారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అభినందించారు. కార్యక్రమంలో ఫిట్నెస్ క్లబ్ భద్రాచలం నిర్వహుకులు,స్థానిక మండల నాయకులు, ప్రముఖులు,అలాగే పతకాలు సాధించి నరామ్ మోహన్ రావు, ఉత్తేజ్, సిద్ధూ మరియు కోచ్ ప్రతినిధులు మిథున్ శిరి, శరత్, వేణు, రాహుల్, పవన్‌పండు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 2 అభ్యర్థులకు కలెక్టర్ కీలక సూచనలు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: గ్రూప్ 2 పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ కీలక సూచనలు చేశారు. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే (ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు) పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేత.. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి..





కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటరు నమోదు పై ప్రత్యేక దృష్టి సాధించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ కు వచ్చిన ఆయనకు మొదట జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఘనంగా స్వాగతం పలికారు.. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఎన్నికల విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఈఓ మాట్లాడుతూ జిల్లాలో నూరు శాతం ఓటరు నమోదు కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేయాలని సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. దివ్యాంగులు,ట్రాంజెండర్లను గుర్తించి నేరుగా అధికారులే వెళ్లి ఓటు కోసం దరఖాస్తుకు అవగాహన కల్పించాలన్నారు. అలాంటి దరఖాస్తులను ఈనెల 25 లోపు పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు. బిఎల్వోలు ప్రతీ రికార్డును అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. వివిధ రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ సలహాలు సూచనలను తీసుకోవాలని చెప్పారు. బిఎల్వో వ్యవస్థను మరింత ప్రతిష్టపరిచేలా చూడాలని తాసిల్దార్లకు సూచించారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదును మరింత చురుగ్గా నిర్వహించాలని ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఇతర ప్రాంతాల్లో ఉంటే పరిశీలన చేసి వారికి అవగాహన కల్పించాలని సీఈవో చెప్పారు. ఓటరు నమోదుతో పాటు సవరణల్లో భాగంగా మార్పులు, చేర్పులు, ఓటరు గుర్తింపు కార్డుల జారీ వంటివి ఎప్పటికప్పుడు చేపడుతూ ప్రజలకు సహకరించాలని అధికారులకు ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఓటరు నమోదు ప్రక్రియ, సవరణల వంటి వాటిపై ఎప్పటికప్పుడు గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు, గతంలో ఓటరు నమోదు కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు, ప్రస్తుతం చేపడుతున్న అంశాలను సీఈఓ వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు....

# గిరిజన రైతుల సౌకర్యార్థం పీఎం కుసుమ్ పథకం

## - స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయాలి





కొత్తగూడెం, ప్రభాతవార్త: గిరిజన గ్రామాలలోని గిరిజన రైతుల సౌకర్యార్థం పీఎం కుసుమ్ పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పి ఆర్థికంగా వెసులుబాటు కల్పించడానికి ఎటువంటి గొడవలు లేని గిరిజన రైతుల పోడు పట్టా భూములు గుర్తించడానికి సంబంధిత తాసిల్దారులు సహకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం మండల రెవెన్యూ తాసిల్దారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడు తూ... విద్యుత్ శాఖ, ఫారెస్ట్ మరియు రెవెన్యూ శాఖ సమన్వయంగా సబ్ స్టేషన్ మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న పోడు భూములకు సంబంధించిన గిరిజన రైతుల భూములను గుర్తించి సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పే విధంగా పూర్తిస్థాయిలో సర్వే చేసి త్వరితగతిన ప్రతిపాదనలు అందజేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా గ్రూపులకు సోలార్ విద్యుత్ యూనిట్లను అనువైన ప్రదేశాలలో మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మహిళలకు 90 బ్యాంకు రుణం లభిస్తుందని, 10 శాతం లబ్ధిదారుల వాటా ఉంటుందని, మెగా వాట్ ప్లాంట్ నుంచి ఏడాదికి సగటున 15 లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, సంవత్సరానికి 45 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని, ప్లాంట్ నిర్వహణ బ్యాంకు రుణం వడ్డీలు కలిపి సుమారు 20 లక్షలు ఖర్చులు పోను మరో 25 లక్షలు మిగులుతాయని ఆయన అన్నారు. ఈ మెగా విద్యుత్ ప్లాంట్ల వలన పర్యావరణ పరిరక్షణతో పాటు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం గిరిజన రైతుల పంట పొలాలకు సరిపడా విద్యుత్ అందించి రెండు పంటలు పండించడానికి దోహదపడవచ్చని అన్నారు. సంబంధిత అధికారులు మీ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు పట్టాలు అందించిన గిరిజన రైతుల కుటుంబాలలోని మహిళా సభ్యులు స్వయం సహాయక బృందాలలో గనక ఉంటే కనీసం నాలుగు ఎకరాల పొలం ఉంటే తప్పనిసరిగా మెగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల వలన గిరిజన రైతులకు తప్పనిసరిగా రెండు పంటలు పండేలా విద్యుత్ సౌకర్యం కల్పించవచ్చని, సంబంధిత తాసిల్దారులు మండల పరిధిలో ఆర్ఐ లేదా డీటీ ఏ ఈ లను ఫారెస్ట్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పూర్తిస్థాయిలో సర్వేకు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, వివిధ మండలాల తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




## చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఘన స్వాగతం..





కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 13 - ప్రభాతవార్త: జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీఓ రాహుల్, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్‌తో సీఈవో జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఓటర్లు,పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని ఇల్లందు గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

# తిప్పనపల్లిలో వ్యవసాయ మోటర్లు చోరీ

చంద్రుగొండ ప్రభాతవార్త

ఇద్దరు రైతులకు చెందిన రెండు వ్యవసాయ మోటార్లు చోరీకి గురైన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది... రైతులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన సైదులు, శ్రీను, మల్లయ్య, లు పొలాలకు సాగునీటి కోసం రెండు విద్యుత్తు మోటార్లను ఎదుళ్ళ వాగులో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది వానాకాలం పంట పూర్తయింది. దాల్వా పంటలు ఏసేందుకు వ్యవసాయ పనులు చేస్తున్న సమయంలో రెండు మోటర్లు దొంగతనానికి గురైనట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇరువురు రైతులు మోటర్లు అపహారానికి గురైనట్లు ఫిర్యాదు చేశారు. రెండు విద్యుత్ మోటార్ల విలువ సుమారు రూ 50 వేల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు చోరీకి గురైన మోటార్లపై విచారణ చేపట్టారు.

# తుమ్మల, జారేకు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

చంద్రుగొండ ప్రభాతవా ర్త



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అశ్వరావుపేట శాసనసభ్యులుగా జారే ఆదినారాయణ ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం అయినందున శనివారం మండల నాయకులు గండుగుల పల్లిలో శ్రీ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేగా వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా అలాగే అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులుగా జారే ఆదినారాయణ గారు ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పతల ఏడుకొండలు తో పాటు మరికొందరు నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గాదె శివ ప్రసాద్, నల్లమోతు రవి, నల్లమోతు సీతారాములు, చాపల మడుగు లక్ష్మణ్, కుంచెపు కాశీ, దండుగుల సాంబశివరావు, మహిళ మండల అధ్యక్షురాలు బడుగు కృష్ణవేణి, ఉప్పతల గోపి, కుంచెపు ఉపేందర్, చాపల మడుగు రాంబాబు, చాపల మడుగు నాగేశ్వరరావు, చాపల మడుగు లాలయ్య, సతీష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# నవ మహిళా సాధికార కేంద్రాన్ని సందర్శించిన పీవో

కొత్తగూడెం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:

పై చదువులు చదువుకొన్న నిరుద్యోగ గిరిజన మహిళలు సమయాన్ని వృధా చేయకుండా తమకు ఇష్టమైన చేతివృత్తుల శిక్షణ తీసుకొని తమ కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమందికి జీవనాధారం కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు పాల్వంచలోని నవభారత్ లోని నవ మహిళ సాధికారక కేంద్రమును సందర్శించి మహిళలకు ఇస్తున్న శిక్షణల గురించి చీఫ్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. కుట్లు అల్లికలు,



పెయింటింగ్ శిక్షణ మరియు బ్యూటీషియన్, తాటాకులతో ఇంటికి అవసరమైన గృహ



అలంకరణ వస్తువుల తయారీ శిక్షణ మహిళలతో ఇక్కడ నేర్చుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని పదిమందికి ఉపాధి కల్పించేలా చూడాలని అన్నారు. మహిళలు సొంతంగా కుటీర పరిశ్రమలు నెలకొల్పుకోవడానికి మహిళా సంఘాల ద్వారా లేదా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందుతాయని తప్పనిసరిగా రుణాలు తీసుకొని ఇష్టమైన షాపులు పెట్టుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని అన్నారు. గిరిజన మహిళలు తమ గ్రామంలోనే షాపులు ఏర్పాటు చేసుకొని ఎవరి మీద ఆధారపడకుండా జీవించవచ్చని, అందుకు శిక్షకులు అందిస్తున్న ఈ శిక్షణను ప్రత్యేక దృష్టి సారించి శిక్షణ నేర్చుకోవాలని, ఏమైన సందేహాలు ఉంటే మరలా మరలా అడిగి



తెలుసుకోవాలని అన్నారు. నవభారత్ తరపున మూడు నెలల శిక్షణ అందించి నెలకు ..1000 స్కాలర్షిప్ రూపంలో అందించడం చాలా అభినందనీయమని, మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన మహిళలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి వివిధ చేతివృత్తులలో శిక్షణ అందించి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, ఎంజీఎం ప్రసాద్, చీఫ్ లైజన్ ఆఫీసర్ ఖాదర్ నంద్ర బాబు, ఎం శ్రీనివాస్, శిక్షకులు టి అరుణ, అంబుదా, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ కావాలంటే ఖచ్చితంగా నిబంధనలు పాటించాలి

## - సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:

ప్రభుత్వం ఇచ్చే ధాన్యం బోనస్ ను పొందాలంటే ప్రభుత్వం విధించే నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సొసైటి చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వార నిర్వహించబడుతున్న మండలంలోని అనిశెట్టిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంబించారు, ఈ సందర్బంగా రైతులతో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడుతూ... రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబంధనలను పాటించాలని తెలియజేసారు, రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ



అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందగలరని తెలియజేసారు, ఇప్పటికే సుజాతనగర్, పెనగడప, రేగళ్ళ, చుంచుపల్లి, చాతకొండ మరియు హేమచంద్రపురం మొదలగు ధాన్యం కొనుగోలు కేంద్రాల లో ధాన్యం అమ్మిన రైతులకు సుమారు 82 లక్షల రుపాయలను బోనస్ రూపం లో రైతుల ఖాతలలో జమచేయటం జరిగినది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, ఏఈవో పి నవ్యా, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు పాయం వెంకయ్య, ఉదారి మల్లయ్య, సంగెం శ్రీను, ఇలాసాగరపు వెంకట నర్సయ్య, సంగెం బాస్కర్, ఇలాసారాపు ఉమా, జాల్లారపు లక్ష్మీ, అన్నపూర్ణ, జర్పుల లక్ష్మీ తదితర రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

## - జిల్లా అధ్యక్షుడిగా బదావత్ భద్రు

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:

తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంను కొత్తగూడెంలోని మధువన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీజీటీఏ ప్రెసిడెంట్ ఎస్. రాములు, తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టి జి ఆర్ ఎస్ ఏ) జనరల్ సెక్రటరీ బిక్షం, వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్, శంకర్ శ్రీను, టీజీటీఏ రాష్ట్ర ట్రెసరరీలు హాజరైనారు. ఇట్టి సమావేశంలో టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ ఆవిర్భావం ఆవశ్యకత, గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం గురించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తీర్మానించనైనది. ఇట్టి సమావేశంలో నూతన



రెవెన్యూ చట్టం గురించి, అన్ని క్యాడర్లలో ఉన్న ఉద్యోగుల సర్వీసు సంబంధించిన మరియు ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన విషయంలో మరియు సుదీర్ఘంగా చర్చించి తెలంగాణ రెవిన్యూ జేఏసీ చైర్మన్ శ్రీ వి. లచ్చిరెడ్డి గారి,ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని తెలియజేయడమైనది. ఇట్టి కార్యక్రమం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజీఆర్ఎస్ఏ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా బదావత్ భద్రు, జనరల్ సెక్రటరీగా గుండు రాజులు, మహిళా అధ్యక్షురాలిగా ప్రసన్న, ట్రెజరర్గా అపక రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్గా రాజేశ్వరరావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ... అసోసియేషన్ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ

# మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



చుంచుపల్లి, - ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్పు మండల స్థాయిలో జ్యోతిబాపూలే బీసీ గురుకులం విద్యార్థులు పాల్గొని 100 మీటర్స్ మరియు 200 మీటర్స్ 400 మీటర్స్ 800 మీటర్స్ పరుగు పందెంలో మరియు కబడ్డీ కోకో మరియు లాంగ్ జంప్ మరియు జావలింతో మొదలగు వాటిలో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు విద్యార్థులందరినీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్సీవో బ్యూలారాణి ప్రత్యేకంగా అభినందించారు బీసీ గురుకులంలో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రతిభను ముందుండే విధంగా ప్రోత్సహిస్తున్నారు.

# తెలంగాణ తహసీల్దార్ ల అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



లక్ష్మీదేవిపల్లి, - ప్రభాతవార్త:




తెలంగాణ తహసీల్దార్ ల అసోసియేషన్ (టీజీటీఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఇల్లెందు తహసీల్దార్ రవికుమార్ను ఎన్నుకున్నారు. తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ను కొత్తగూడెం లోని మధువన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీజీటీఏ ప్రెసిడెంట్ ఎస్. రాములు, తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టి జి ఆర్ ఎస్ ఏ) జనరల్ సెక్రటరీ బిక్షం, వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్, శంకర్ శ్రీను, టీజీటీఏ రాష్ట్ర ట్రెసరరీలు హాజరైనారు. ఇట్టి సమావేశంలో టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ ఆవిర్భావం ఆవశ్యకత, గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం గురించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తీర్మానించనైనది.

# భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలి..

లక్ష్మీదేవిపల్లి, - ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలని తల్లిదండ్రులకు పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తేవాలని విద్యాసంస్థల అధినేత లయన్ ఎం.వి చౌదరి అన్నారు. అండర్ 14 జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు శనివారం ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా జరిగింది. క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చేకూరి వెంకట్, కో ఆర్డినేటర్ ఎండీ మసూద్ ల ఆధ్వర్యంలో ఈ ఎంపికలను నిర్వహించారు. ఎంపికలకు హాజరైన క్రీడాకారుల్లో అత్యంత ప్రతిభ కనపర్చిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. శ్రీవిద్య పాఠశాలలో శుక్రవా రం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తమ పాఠశాల నుంచి ఎంపికైన విద్యార్థి తనిష్కుని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గోల్డ్ మెడల్ను బహుకరించారు. హైదరా



బాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే నాకౌట్ టోర్నీకి వంవించ నున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజిత్ కుమార్ అన్నారు.వీరిని కోచ్ నిరంజన్ పాటు జిల్లా సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు, పట్టణ ప్రముఖులు అభినందించారు..

# పంట కోతల అనంతరం, అవశేషాలను నేలలో కలియదున్నాలి

**సహాయ వ్యవసాయ సంచాలకులు,**

*బోనకల్.ప్రభాతవార్త,,*

మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామంలో మొక్కజొన్న, వరి పంట కోతల అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా, నేలలో కలియ దున్నడం ద్వారా పొందే ప్రయోజనాలను రైతులకు తెలియజేసారు. మొక్కజొన్న, వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయి. నేలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాదు, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు కలుగుతున్నాయి. ముఖ్యంగా అవశేషాలు కాల్చివేయడంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవాలు అగ్నికి బలవుతున్నాయి. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోపగడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ



లవణాలు దెబ్బతింటాయి. మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయి. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కోసారి బుగ్గవుతున్నాయి. మరో ముఖ్య విషయం ఏమిటంటే ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయే ప్రమాదముంది. పంట అవశేషాలు నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశమున్నది. దుక్కిదున్నే సమయంలో సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2 శాతం నత్రజని(యూరియా), 4 శాతం పాస్పరస్ అదనంగా అందిస్తుంది. జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటి సూక్ష్మధాతువులు పంటకు మేలు చేకూర్చుతాయి. నేలలో కరుగని మూలకాలను అనుకూలంగా మార్చుతుంది. నీటి నిల్వ పెరుగుతుంది. మల్చర్ పరికరం కొయ్యకాళ్ల గడ్డిని చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించి నేలపై సమాంతరంగా పరుస్తుంది. దీన్ని నీటి తడి పెట్టి అలాగే వారం, పది రోజుల పాటు మురగనివ్వాలి. తరువాత దున్నితే ముక్కలుగా మారిన గడ్డి నేలలో కలిసిపోతుంది. దీంతో నేలలో తేమ శాతం పెరుగుతుంది. నేల సారవంతం అవుతుంది. నీటి కోతను తగ్గించుకోవచ్చు అని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నేడు రేపు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పర్యటన

## అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న భట్టి

*మధిర డిసెంబర్ 13 ప్రభాతవార్త*

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శని, ఆదివారాల్లో నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆదివారం నాడు మధిర లో ఆర్ అండ్ బి డ్రైన్స్ ఫుట్ పాత్ కు శంకుస్థాపముదిగొండ మండలం వీవీ కృష్ణాపురం గ్రామంలో మట్టా బాబూరామ్ రెడ్డి కూతురు వివాహానికి హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శని, ఆదివారాల్లో మధిర నియోజకవర్గంలో పర్యటిస్తారు. శనివారం ఉదయం 11:40 గంటల నుంచి మధ్యాహ్నం 02: 20 గంటల వరకు బోనకల్ లోని బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను తెలుసుకుంటారు. అదేవిధంగా విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భోజనం చేస్తారు. దీనికి ముందు ఉదయం 9:20 గంటలకు చింతకాని మండలం



నాగులవంచ గ్రామానికి చేరుకొని ఇటీవల పితృ వియోగం పొందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు బోనకల్ మండలం ముసికుంట్ల గ్రామానికి చేరుకొని ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డును ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2:30 గంటలకు 19.45 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డుకు శాంతినిలయం వద్ద శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు రావినూతల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు గోవిందపురం గ్రామానికి చేరుకొని ఐదు రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 5:15 గంటలకు జానకిపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6 గంటలకు రాపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ఎన్ఆర్ఈజీఎస్ రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం రొంపిమల్ల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే బస చేస్తారు. ..15న మధిర మండలంలో డిప్యూటీ సీఎం పర్యటన.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం మధిర గ్రామంలో ఆర్ అండ్ బి రహదారి పక్కన నిర్మించనున్న ఫుట్ పాత్, డ్రైన్స్ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ముదిగొండ మండలం వి.వి కిష్టాపురం గ్రామానికి చేరుకుని మట్టా బాబురామ్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరవుతారు. ఆ తర్వాత హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు.

# పేదలకు ఇందిరమ్మ గృహాల మంజూరులో అధికారులు సర్వేను వేగవంతం చేయాలి

## - రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

*పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:*

తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపడుతున్న ఇందిరమ్మ పక్క గృహాల మంజూరులో అధికారులు సర్వేను వేగవంతం చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచలోని మండల ప్రజాపరిషత్



కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవో నారాయణ ను కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ కమిటీ లపై చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారాల్లో పేదలకు రూపాయలు 5 లక్షలతో ఇంటి నిర్మాణానికి ఇచ్చిన హామీ మేరకు ప్రజాపాలన సభలలో దరఖాస్తులు స్వీకరించిందన్నారు. మంజూరు విషయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వెంకటేశ్వర్లు, ధర్మసోత్ ఉపేందర్, డిష్ నాగేశ్వరరావు, శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, భూక్యా ప్రసాద్, నూనావత్ దేవా, గుగులోత్ శంకర్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు వితరణ

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

ఎంపీ యూపీఎస్ తిమ్మంపేట పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు జామెంట్రీ బాక్సు కావాలని అవసరం ఉందని, అవిలేక ఇబ్బంది పడుతున్నారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శంకర్ పాల్వంచ పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్ దృష్టికి తీసుకొని వెళ్లారు. వెంటనే వారు స్పందించి పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ కూడా జామెంట్రీ బాక్సు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జీఎస్ కన్వెన్షన్ హాల్ అధినేత, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ రాజ్యలక్ష్మీ, ఉపాధ్యాయులు సురేష్, విద్యార్థినిలు తనుషా, పవిత్ర వారు పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి



*ముదిగొండ ప్రభాతవార్త డిసెంబర్ 13*

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురంలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వేని పరిశీలించిన జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలని,రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా లబ్దిదారుల గుర్తింపు చేపట్టాలన్నారు. వారి వెంట మండల పంచాయితీ అధికారి వాల్మీకి కిషోర్,గ్రామ పంచాయితీ సెక్రటరీ డేగల సురేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



*జూలూరుపాడు, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమం మండలంలో ముమ్మరంగా కొనసాగుతుంది మండ లంలో ని 24 గ్రామపంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు మండల వ్యాప్తంగా జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి ఎంపీ ఓ తులసి రామ్ పర్యవేక్షిస్తున్నారు పాపకొల్లు గ్రామపంచాయతీ పరిధిలోని బచ్చల కోయగూడెం గ్రామంలో నిర్వహించిన సర్వే కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల అశోక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మద్ది శెట్టి ఈశ్వరమ్మ ధర్మరాజుల వెంకటనారాయణ తోటా రాము ధారావత్ అరుణ తాళ్లూరి అప్పమ్మ కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్ మద్ది శెట్టి వంశీ రామిశెట్టి రాంబాబు తాళ్లూరి అచ్చయ్య మడి రవి తదితరులు పాల్గొన్నారు

## టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

*కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

మండల స్థాయి బయాలజీకల్ టాలెంట్ టెస్ట్‌లో కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారు.హైస్కూల్‌లో ఇంగ్లీస్ మీడియం చదువుతున్న విద్యార్థిని జే.రమ్యశ్రీ మండల స్థాయిలో ప్రథమ, తెలుగు మీడియంలో విద్యార్థులు బి.హరీష్ ప్రథమ,ఎల్.చంటి నాయక్ ద్వితీయ స్థానాన్ని సాధించారు.విజేతలను ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల,బయాలజీ ఉపాధ్యాయులుటీ.శేషయ్య,ఎం.రమణ,ఉపాధ్యాయులుశుక్రవారం అభినందించారు.

# కల్లూరు ఎన్ఎస్పి మెయిన్ కెనాల్ రీడింగ్ తగ్గించడం వలన ఇబ్బందులు పడుతున్న రైతులు

*కల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

కల్లూరు ఎన్ఎస్పి మెయిన్ కెనాల్ రీడింగ్ తగ్గించడం వలన కల్లూరు మండల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

**రబీ పంటలకు సాగర్ నీరు అందక ఇబ్బంది పడుతున్నాం....**

**– ప్రభాకర్‌రెడ్డి, రైతు, లక్ష్మీపురం**



రబీ పంటలకు సాగర్ నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నామని కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామపంచాయితీ రైతు ప్రభాకర్‌రెడ్డి మీడియాతో తెలిపారు. అసలే నాట్ల సీజన్ కావడంతో ఎన్ఎస్పి కెనాల్ నుండి వాటర్ లెవెల్ తగ్గడం వలన మేజర్ కాలువలు, మెయిన్ కాలువలు నీరు ఎక్కక ఇబ్బందులకు గురౌతున్నాం.

**నీళ్ళు వెంటనే అందించాలి...**

**– ఏనుగు సత్యంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు**



కల్లూరు మండలంలో ముమ్మరంగా వరినాట్లు మరియు కరివేద సాగు పంట ధాన్యం చల్లటం జరుగుతున్నవి. ఈ టైంలో నీరు వెంటనే అందించాలని, కల్లూరు ఎన్ఎస్పి ఈఈ లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఈఈ లక్ష్మీనారాయణ త్వరలోనే పై అధికారులతో మాట్లాడి రైతులకు నీరు అందిస్తామని సత్యంబాబుకి హామీ ఇచ్చారు.

**వెంటనే రైతులకు నీళ్ళు అందించాలి..**


**– తోట సుబ్బారావు, రైతు**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి, రైతుల ఖాతాలో బోనస్ వేసి, రైతులకు ఎంతో సహాయ సహకారాలు అందించింది. ఎన్ఎస్పి సాగర్ నీరు కూడా రబీ సీజన్ అవ్వడం వలన రైతులు నీటికి ఇబ్బంది పడుతున్నారు. కావున వెంటనే రైతులకు నీళ్ళు అందించాలి.

**సకాలంలో నాట్లు వేసుకుంటాము...**

**– శీలం నరసింహారావు, రైతు, కల్లూరు...**



కాంగ్రెస్ పరిపాలన విభాగం చాలా బాగుంది. రైతులకు అనుకూలంగానే ఉంది. రైతులకు సకాలంలోనే బోనస్‌లు, ధాన్యం నగదు అకౌంట్‌లో వేసినందుకు ధన్యవాదాలు. ఈ పంటకు నీరు అందిస్తే మేము సకాలంలో నాట్లు వేసుకుంటాము.

**కల్లూరు ఎన్ఎస్పి ఈఈ వివరణ...**

ఈ సందర్భంగా కల్లూరు ఎన్ఎస్పి ఈఈ లక్ష్మీనారాయణను వివరణ కోరగా పాలేరు నుండి వచ్చే నీరు వెయ్యి క్యూసెక్కులు తక్కువగా వస్తుందని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటర్ లెవెల్ పెంచుతామని సంబంధిత అధికారులకు, రైతులకు తెలిపారు. కరివేత వరి సాగుకు నీరు అందక ఎండిపోతున్నాయి. మండలంలోని వివిధ రైతులు మీడియాకు తెలిపారు.



## పారదర్శకంగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ.

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**డిసెంబర్ 15, 16న రెండు సెషన్స్ లలో గ్రూప్ 2 పరీక్షలు**

**పరీక్ష సమయం ముగిసే వరకు హాల్ విడిచి ఎవరూ బయటికి వెళ్ళవద్దు**

**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

*ఖమ్మం, డిసెంబర్ 13, ప్రభాత వార్త :*

జిల్లాలో పారదర్శకంగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్ లలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిపేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మొత్తం 85 పరీక్ష కేంద్రాలు సిద్ధం చేశామని అన్నారు. పరీక్ష రోజు ఉదయం ఓఎంఆర్ షీట్, ప్రశ్నా పత్రాలు వచ్చిన తర్వాత వాటిని కెమెరా సమక్షంలో తెరవాలని, ఓఎంఆర్ షీట్, ప్రశ్నాపత్రాలు చెక్ చేసుకోవాలని అన్నారు. ప్రతి రూమ్ లో 24 మంది అభ్యర్థులు ఉంటారని, ప్రతి రూమ్ కు సంబంధించిన ఓఎంఆర్ షీట్లను ఆ రూమ్ లకు సకాలంలో అందజేయాలని, ప్రశ్నాపత్రాలను పరీక్ష హాల్లో మాత్రమే ఓపెన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రూప్ 2 పరీక్షల ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్లు రిసీవ్ చేసుకొని ప్రతి హాల్ కు అందించేందుకు ఫ్లోర్ ఇంచార్జి లను నియమించామని అన్నారు. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ లను పబ్లిక్ సర్వీస్ కమీషన్ తయారు చేసిందని, పరీక్షలకు అభ్యర్థి రాకపోయినా సంబంధిత అభ్యర్థి బెంచ్ పై ఓఎంఆర్ షీట్ పెట్టాలని అన్నారు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాల ముందు ప్రశ్నాపత్రాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రతి అరగంటకు బెల్ మోగెలా చీఫ్ సూపరింటెండెంట్ చర్యలు తీసుకోవాలని అన్నారు.పరీక్ష హాల్ లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులు ప్రవేశించడానికి వీలు లేదని అన్నారు. పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ దగ్గర కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని , ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షా సమయంలో ఎవరు బయటకి వెళ్లడానికి వీలు లేదని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో చెక్ చేసేందుకు అవసరమైన స్టాఫ్ ఏర్పాటు చేయాలని, మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు ప్రైవసీ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రంలో హాల్ నెంబర్లకు మార్గం తెలిసేలా డైరెక్షన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రశ్న పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ ఇన్విజిలేటర్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల గేటు వద్ద ఒక గడియారం ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 830 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1 30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 930 గంటలకు, మధ్యాహ్నం 230 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చెక్ చేసేలా ప్రచారం చేయాలని, పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్ పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రీజినల్ కో ఆర్డినేటర్ లు డా. వి. చిన్నయ్య, డా. జి. రాజ్ కుమార్, డిఆర్వో రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, పరీక్షా సి.ఎస్. లు, అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 14న కామన్ డైట్ లాంచ్ కార్యక్రమం

**బోనకల్ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేయనున్న ఉప ముఖ్యమంత్రి**

**తిరుమలాయపాలెం మండలం మాదిరిపురం గ్రామంలోని గిరిజన రెసిడెన్షియల్ హాస్టల్లో హాజరుకానున్న రెవెన్యూ శాఖ మంత్రి..**

**పిల్లల తల్లిదండ్రులు కామన్ డైట్ లాంచ్ కార్యక్రమానికి హాజరు కావాలి**

**పౌష్టికరమైన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించేందుకు 40 శాతం పెరిగిన డైట్ చార్జీలు**

*ఖమ్మం, డిసెంబర్ 13, ప్రభాత వార్త :*

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో డిసెంబర్ 14న నిర్వహించు కామన్ మెనూ లాంచ్ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొంటారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి, రెవెన్యూ శాఖ మంత్రి పర్యటనలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్ లు పాల్గొంటారు. డిసెంబర్ 14న ఉదయం 11 గంటలకు ఉప ముఖ్యమంత్రి బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చేరుకొని నరేగా పథకం క్రింద నిర్మించిన రోడ్లను ప్రారంభించిన అనంతరం 1140 నుండి 220 వరకు బోనకల్ లోని బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగే కామన్ డైట్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం మధ్యాహ్నం 230 నుండి సాయంత్రం 7 గంటల వరకు శాంతి నిలయం, రావినూతుల, గోవిందాపురం, జానకిపురం, రాపల్లి, రొంపిమల్లి గ్రామాలలో పర్యటించి ఉప ముఖ్యమంత్రి నరేగా క్రింద నిర్మించే రోడ్లు, గ్రామ పంచాయతీ, అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రాత్రి మధిరలో అధికారులను కలిసి నైట్ హాల్ట్ చేస్తారు.డిసెంబర్ 14న ఉదయం 1045 గంటలకు కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఉదయం 1130 నుండి మధ్యహ్నం ఒంటి గంట వరకు తిరుమలాయపాలెం మండలం మాదిరిపురం గ్రామంలోని గిరిజనుల రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగే కామన్ డైట్ లాంచ్ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు అవుతారు. అనంతరం అక్కడ నిర్మిస్తున్న గిరిజన హాస్టల్ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తారు.గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పెంచిందని, కాస్మెటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచడం జరిగింది.డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచింది.అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పైగల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పైగల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచడం జరిగింది. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడ నున్నాయి. దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం 470 కోట్లు అదనపు భారం పడుతుంది. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం గురించి తల్లిదండ్రులకు కామన్ డైట్ లాంచ్ సందర్భంగా తెలియజేయ నున్నారు.రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ కేసులు తగ్గించేందుకు ప్రభుత్వం టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసింది. కిచెన్, డైనింగ్ ఏరియాలను శుభ్రంగా, ఆ ప్రాంతాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టడం జరిగింది.

## 19వ డివిజనలో సైడ్ డ్రైన్ కొలతలు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 13 ప్రభాత వార్త*

కార్పొరేషన్ పరిధి లోని రోడ్ నెంబర్ 9 నందు సైడ్ డ్రైనేజీ సమస్యను 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ గారు దగ్గర ఉండి కొలతలు తీయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిఇ.శ్రీనివాస్ గారు, ఏఈ. బాబు గారు, ఇన్స్పెక్టర్ సతీష్, జవాన్ నాగరాజు, పాషా, బాల, శివరాం, మరియు తదితరులు పాల్గొన్నారు.



# అడ్డగోలు నర్సరీలు... !

### కల్తీ విత్తనాలతో నష్టపోతున్న మిర్చి రైతులులైసెన్స్ లేకుండా నర్సరీ నడిపితే 50,000 జరిమానా, సంవత్సరం జైలు

### శిఅనుమతి లేని నర్సరీలపై చర్యలు శూన్యం

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిది

. వ్యవసాయ శాఖ గాని, ఉద్యానవన శాఖ నుంచి గాని ఎటువంటి అనుమతులు లేవు ... కానీ మూడు ఎకరాల్లో మిర్చి నారు పోసి లక్ష మొక్కలకు పైగా విక్రయించాడు .... ఆ అనధికార నర్సరీలో మిర్చి నారు కొనుగోలు చేసిన అనేకమంది రైతులు అవి కల్తీ విత్తనాలని తేలడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .... ఎటువంటి అనుమతులు లేకుండా ఇటువంటి అడ్డగోలు నర్సరీలు నడుస్తుంటే ఆ ప్రాంతంలోని వ్యవసాయ అధికారులు ఏం చేస్తున్నారు ....!తీరా రైతులు నష్టపోయిన తరువాత ఫిర్యాదు చేస్తే స్పందించటమేనా అధికారుల బాధ్యత ..!. జిల్లాలో పలు మండలాల్లో అడ్డగోలు నర్సరీలో కల్తీ విత్తనాల మిర్చి నారు కలవర పెడుతోంది. కల్తీ విత్తనాలతో ఖమ్మం జిల్లాలోని పలు మండ లాల్లో కొంతమంది కొంతమంది మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 203 లైసెన్సుడు నర్సరీలు ఉన్నాయి. వాటిలో మూడు నర్సరీలు తప్ప మిగిలినవన్నీ అచ్చంగా మిర్చి నారు పోసే నర్సరీలు పనిచేస్తున్నాయి . లైసెన్స్ కలిగిన నర్సరీలో నారు పోసి పెంచే నర్సరీ నిర్వాహకులు ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం ఏ రకం విత్తనాలు ఉపయోగించారు మొక్క నాణ్యత , ఆ మొక్క వయసు ఎంత ఉంది ఎన్ని ఆకులు వచ్చిన తర్వాత మొక్కను విక్రయించాలి తదితర నిబంధనలన్నింటినీ పాటించాల్సి ఉంటుంది అదేవిధంగా నిబంధన వాళ్ళకి సంబంధించిన అంశాలను బోర్డు మీద రాసి ప్రదర్శించాల్సి ఉంటుంది. కానీ ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది రైతుల ముసుగులో అనధికార మిర్చి నర్సరీలను నడిపిస్తున్నారు. ఆయా అనధికార నర్సరీలు ఎటువంటి నిబంధనలు పాటించవు రైతులు నష్టపోయినప్పుడు వాటి నిర్వాకం పై చర్చ జరగటం సర్వసాధారణంగా మారింది . లైసెన్స్ లేకుండా నర్సరీలను నడిపితే నర్సరీ చట్టాల ప్రకారం 50 వేల జరిమానా, ఒక సంవత్సరం జైలు శిక్ష వేసే అవకాశం ఉంది , చట్టం నిబంధనలు ఇంత కఠినంగా ఉన్నప్పటికీ ఎటువంటి లైసెన్స్ లేకుండా అనాధికారికంగా నర్సరీలు నడుపుతుండటమే ఇక్కడ ఆశ్చర్యం కలిగించే అంశం . కూసుమంచి, తిరుమలాయపాలెం, బీరోలు, తూటి కుంట్ల, గోవిందాపురం, వైరా మండలంలోని గొల్లెన్ పహాడ్ప్రాంతాల్లో మిర్చి కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోయినట్లు తెలుస్తోంది. చింతకాని మండల పరిధిలోని తూటికుంట్ల ప్రాంతంలో ఒక రైతు మూడు ఎకరాల్లో మిర్చి నారు పోసి అనధికారికంగా నర్సరీని పెంచి వివిధ ప్రాంతాలకు చెందిన రైతులకు ఆ మిర్చి నారును విక్రయిస్తున్నారు. కాగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు కంసర జయరాజు, పాపినేని వెంకటరావు తమ తోటలో వేసిన మిర్చి నారు ఒకే టైపు కాకుండా దాదాపు మూడు రకాలుగా ఉండటంతో ఆ నారు ఒకే రకం విత్తనం కాకుండా రకరకాల మిర్చి విత్తనాలు కలిసి ఉన్నట్లు గుర్తించారు. దానిపై వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయగా పరిశీలించాలి విత్తనాలుగా పేర్కొనడంతో ఆ రైతులు ఆందోళనకు దిగారు. ఈ ఘటన మండలంలో రెండు రోజుల క్రితం జరిగింది రైతు సంఘ నాయకులు కూడా ఆయా మిర్చి తోటలను సందర్శించి సదరు మిర్చినారు పెంచిన రైతును ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కూడా రైతు సంఘ నాయకులు పేర్కొన్నారు. రైతులు ఫిర్యాదు చేసుకోవడం వ్యవసాయ అధికారులు రైతుల నుండి ఫిర్యాదు సేకరించడం సంబంధిత విత్తన కంపెనీ నుంచి నష్టపరిహారం రాబట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీలు ఇవ్వడం ఇవన్నీ కొనసాగుతున్నాయి. అసలు మిర్చి నారు పెంచే నర్సరీ అనధికారికంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా ఈ ఒక సంవత్సరం కాదు గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఇదే రైతు నడిపిస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు ఎంత మాత్రం పట్టించుకోలేదనేది స్పష్టం అవుతుంది. లైసెన్సు లేకుండా మూడు ఎకరాల్లో మిరప నారు పోసి విక్రయాలు జరుగుతుంటే ఆ ప్రాంత వ్యవసాయ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని పలువురు రైతు సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో పలు మండలాల్లో ఇటువంటి నర్సరీల వల్ల రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖల నుంచి లైసెన్స్ పొందిన నర్సరీ నిర్వాహకులు ఆ శాఖ యొక్క నిబంధన వాడిని కచ్చితంగా పాటిస్తూ మొక్కలు పెంపకం చేయడంతో పాటు విక్రయాలు కూడా ఆ నామ్స్ కి అనుగుణంగా జరపాల్సి ఉంటుంది. ఏ కంపెనీ విత్తనాలు వినియోగించింది, మొక్కలు పెరుగుదల, అవి ఏ వయసులో ఉండగా విక్రయించాలని నిబంధనలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. నర్సరీ లో ఉపయోగించే విత్తనాలతో సహా అన్ని వివరాలు నర్సరీ వద్ద బోర్డుపై విధిగా ప్రదర్శించాలి. కానీ అనేకమంది రైతు ముసుగులో ఎటువంటి అనుమతులు లైసెన్సు లేకుండా మిర్చి నారు పెంచే నర్సరీలను నడిపిస్తున్నారు. వాటిలోని నారు వల్ల ఇబ్బంది కలగనంత వరకు గుట్టుగా సాగినప్పటికీ, కల్తీ విత్తనాలు వచ్చినప్పుడు మాత్రం రైతులు గగ్గోలు పెడుతున్నారు. రైతుల ఆందోళనలు ఫిర్యాదులను స్వీకరించి అప్పుడు చేతులు కాలినంక ఆకులు పట్టుకున్న చందంగా అటు రైతులు ఇటు వ్యవసాయ శాఖ అధికారులు పరుగులు తీయడం పరిపాటిగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనధికారికంగా అనుమతులు లేకుండా నడిచే ఇటువంటి నర్సరీలపై వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులు ముందస్తుగా దృష్టి సారించి అటువంటివి నడవకుండా అడ్డుకోవాల్సి న అవసరం ఉందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి...... లైసెన్సు లేని నర్సరీలకు నోటీసులు ఇస్తాం ...హార్టికల్చర్ పి.డి మధుసూదన్.... కూరగాయ మొక్కలు గాని మిర్చి మొక్కలు కానీ పెంచే నర్సరీలు కచ్చితంగా లైసెన్స్ పొంది ఉండాలని అలా లేని వాటిపై చర్యలు తీసుకుంటామని జిల్లా హార్టికల్చర్ ప్రాజెక్టు అధికారి మధుసూదన్ రావు తెలిపారు. అనుమతులు లేని నర్సరీల వ్యవహారాలపై ప్రభాత వార్త వివరణ కోరగా ఆయన వివరణ ఇచ్చారు. తూటికుంట్లలో అనధికారికంగా మిర్చి నారు నర్సరీని నడిపిస్తున్న వారి వారికి నోటీసులు జారీ చేస్తామని మధుసూదన్ రావు పేర్కొన్నారు. జిల్లాలోని కూసుమంచి తిరుమలాయపాలెం చింతకాని మండలాల పరిధిలో అక్కడక్కడ మిర్చి నారు లో కొంత కల్తినారు వచ్చిందనే విషయం తమ దృష్టికి వచ్చిందని అయితే ఆయా ప్రాంతాల్లో కొంతవరకు రైతులు నారు ఇచ్చిన నర్సరీ లేదా వ్యక్తుల తోటి వారు సర్దుబాటు చేసుకున్నారని ఫిర్యాదులు దాకా రాలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. తూటికుంట్ల రైతుల వ్యవహారం కల్తీ నారు వ్యవహారంపై తమ శాఖ తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించి తగిన చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు..

# భద్రాచలం కొవ్వూరు మధ్య కూత పెట్టనున్న రైలు

### రెండు వేల కోట్లు కేటాయింపు పట్ల తాండ్ర వినోద్ రావు, అజ్మీర సీతారాం నాయక్ లు హర్షం

ఖమ్మం డిసెంబర్ 13, ప్రభాత వార్త:



ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కొవ్వూరు భద్రాచలం రైలు మార్గానికి కేంద్ర ప్రభుత్వం మార్గం సుగమం చేసింది ఈ ప్రాజెక్టుకు అవసరమైన బడ్జెట్ కేటాయించినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం పట్ల బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ లు వర్షం వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ ఈ రైల్వే లైన్ ఉండబోతుందని రానున్న ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం ప్రాజెక్టు పూర్తవుతుందని పనులన్నీ దశలవారీగా సాగుతాయని తెలియజేశారు. అదేవిధంగా కొవ్వూరు భద్రాచలం మార్గానికి 2155 వేలకోట్లు మంజూరు చేస్తున్నట్లు రైల్వే మంత్రి తెలియజేశారు. దేశంలో కాంగ్రెస్ 70 సంవత్సరాల పరిపాలనలో ఉండి చేయలేని పనులను నరేంద్ర మోడీ 10 సంవత్సరాలలో చేసారని, పెండింగ్ లో ఉన్న అనేక రైల్వే మరియు రోడ్డు ప్రాజెక్టులను పూర్తి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని, ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న కొవ్వూరు భద్రాచలం రైల్వే లైన్ కి నిధులు విడుదల చేయడమే దానికి నిదర్శనమని కొనియాడారు. ఈ రైల్వే లైన్ కి ఇంత త్వరగా మార్గం సుగమం చేసినందుకు నరేంద్ర మోడీకి వారు ధన్యవాదములు



తెలియజేశారు. కొవ్వూరు భద్రాచలం రైల్వే లైన్ పూర్తయితే ఏపీ మరియు తెలంగాణకు మధ్య దూరం తగ్గుతుందని, రవాణా వ్యవస్థ కూడా మెరుగుపడుతుందని వారు అన్నారు. కొవ్వూరు, భద్రాచలం రైల్వే లైన్ కు నిధులు విడుదల చేసినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల తరఫున తాండ్ర వినోద్ రావు మరియు అజ్మీరా సీతారాంనాయక్ లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ కి ధన్యవాదములు తెలియచేసినారు.




## సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా : కూనంనేని

ఖమ్మం, డిసెంబర్ 13, ప్రభాత వార్త :

విద్యాశాఖలో సమగ్ర శిక్షా అభియాన్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగీకరించిన న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి జాప్యమెందుకని ఆయన ప్రశ్నించారు. కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న సిఆర్పి ఎంఐఎస్



కో ఆర్డినేటర్లు సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులకు కూనంనేని సాంబశివరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సెలవులను కస్తూర్బా బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని బోధన, బోధనేతర సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు వారం రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఉద్యోగులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కూనంనేని సూచించారు సమగ్ర శిక్షా అభియాన్, కస్తూర్బా బాలిక విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలపై శాసనసభలో ప్రస్తావిస్తానని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సాంబశివరావు హామీ ఇచ్చారు. సమగ్ర శిక్షా అభియాన్, కస్తూర్బా ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మాజీ ఎంఎల్సి పూల రవీందర్, పిఆర్టి యు నాయకులు యలమద్ది వెంకటేశ్వరరావు (వైవి) మద్దతు పలికారు. వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 13 ప్రభాత వార్త :

విక్టరీ వెంకటేష్ బాబు 65వ పుట్టినరోజు మరియు పెళ్లిరోజు సందర్భంగా ఖమ్మం శ్రీనివాస్ నగర్ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ భారత్ పెట్రోల్ బంక్ సర్కిల్ లో దగ్గుబాటి విక్టరీ వెంకటేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్స్ ఖమ్మం జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు మాచర్ల తిరుమలరావు అధ్యక్షతన ఫాన్స్ అసోసియేషన్ అందరూ వేడుకలను ఘనంగా నిర్వహించారు . సినీ పరిశ్రమలో 35 సంవత్సరముల నుండి ఏ కాంట్రవసిలేని హీరో మరియు ఇతర హీరోల ఫ్యాన్స్ కూడా అభిమానించే హీరో విక్టరీ వెంకటేష్ బాబు వెంకటేష్ బాబు ఫ్యాన్స్ గా మాకు ఎంతో గర్వంగా మేము బాబును అభిమానిస్తూ బాబు కోసం రాబోయే రోజుల్లో స్వచ్ఛంద కార్యక్రమాలు మరెన్నో చేస్తామని పేర్కొన్నారు . అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు , పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జై భీమ్ నారమళ్ళ , డి.సైదులు (జెమిని) , జి. రాము , జె.సురేష్ , కె. హరీష్ , టి ఆర్ కె ప్రసాద్ , సూరేపెల్లి పవన్ , వీరబాబు తదితరులు పాల్గొన్నారు .






# ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు

- ఇచ్చిన హామీలు అమలు
- మణుగూరులో రూ.2కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*

ప్రతి పేద కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామంలో రూ.90లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీరోడ్డుకు, మణుగూరు మున్సిపాలిటీలోని చినరావిగూడెంలో రూ.90లక్షల నిర్మించనున్న



బీటీరోడ్డుకు శంకుస్థాపనలుచేసి మండలంలోని లంకమల్లారం గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా అమలుచేస్తుందన్నారు. నిరుపేదల పక్షాన కాంగ్రెస్‌ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ప్రతిగ్రామంలో అంతర్గతరోడ్లను అద్దంలా తయారుచేస్తానని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పినపాక నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో అమలుపరుస్తానని అన్నారు. ప్రజలకు ఏసమస్య వచ్చినా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేరేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం 10సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, అయినప్పటికీ కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. అనంతరం లంకమల్లారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఐటీడీఏ ఏఈ ఐవీఎన్.ప్రసాద్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*



మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని క్వింటా సన్నధాన్యానికి రూ.500 రాష్ట్రప్రభుత్వం బోనస్ ప్రకటించిందన్నారు. ఈ బోనస్ ద్వారా రైతులకు లబ్ధిచేకూరుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేనివిధంగా రైతు రుణమాఫీ చేసి రైతుల కష్టాలను తీర్చిందన్నారు. రైతులు ఎవరూకూడా మధ్యవర్తులను నమ్ముకొని ధాన్యాన్ని వేరేవారికి అమ్ముకొని నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 23న సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ వేడుకలకు సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు లేకుండా తగినన్ని కుర్చీలు వేయాలని, మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయాలన్నారు. ప్రధాన వేధికను కళాత్మకంగా సుందరీకరించాలని, గ్రౌండ్‌లో సరిపడా లైటింగ్ ఏర్పాటుచేయడంతో పాటుఅవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఎస్ఈ(ఈఅండ్ఎం) ఎన్.మధుసూదన్, శోభన్‌బాబు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, ఈఈ(సివిల్) ప్రవీణ్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే

*అశ్వాపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త.*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే కార్యక్రమం మండలంలో ముమ్మరంగా కొనసాగుతుంది. మండలంలోని 24 గ్రామ పంచాయతీల సెక్రటరీలు, పంచాయతీ గుమస్తాలు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఇంటింటికి తిరిగి, ప్రజా పాలనలో అందజేసిన దరఖాస్తుల ఆధారంగా ప్రత్యేక యాప్ లో దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేస్తున్నారు. మల్లెల మడుగు ఇంటింటా సర్వే కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జ్యోతి రెడ్డి, గుమస్తా శ్రీను, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు కుంజా భాస్కర్, పుల్లగిరి సుధ పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని మృతదేహంతో ఆందోళన

*పినపాక/కరకగూడెం ప్రభాతవార్త, డిసెంబర్ 13.*



న్యాయం చేయాలని మృతదేహంతో ఆందోళన చేసిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కరకగూడెం మండలం చిరుమళ్ళ గ్రామానికి చెందిన దోమల ప్రణయ్ 108 వాహన డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అదే మండలానికి చెందిన వ్యక్తులకు పినపాక మండలం ఇ బయ్యారం గ్రామానికి చెందిన మరో 108 డ్రైవర్ ఉమ్మా సుబ్బారెడ్డి అనే వ్యక్తి నుంచి అప్పుగా ఇప్పించడం జరిగింది. ఈ నేపథ్యంలో అప్పు తీసుకున్న వ్యక్తులు తీసుకున్న నగదు తిరిగి ఇవ్వకపోవడంతో అప్పు ఇప్పించిన దోమల ప్రణయ్ ను అప్పు విషయమై సుబ్బారెడ్డి ఒత్తిడి తేవడంతో పాటు ప్రణయ్ వద్ద ఉన్న అతని ద్విచక్ర వాహనాన్ని సైతం తీసుకుపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ప్రణయ్ నవంబర్ 30 న పురుగుమందు సేవించాడు. మెరుగైన వైద్యం నిమిత్తం కుటుంబ సభ్యులు ప్రణయ్ ను హైదరాబాద్ కు తరలించగా వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో శుక్రవారం ఉదయం మరణించాడు. అప్పు ఇచ్చిన వ్యక్తి ఒత్తిడి వల్లే ప్రణయ్ బలన్మారణం చెందాడని బంధువులు, కుటుంబ సభ్యులు ఇ బయ్యారం క్రాస్ రోడ్ కూడలిలో శుక్రవారం సుమారు రెండు గంటల పాటు తమకు న్యాయం చేయాలని ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ ఘటన స్థలానికి చేరుకొని దోషులను చట్టపరంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో బాధిత కుటుంబ కుటుంబ సభ్యులు దర్నా విరమించారు.

## ప్రతి గ్రామంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

- నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషిచేయాలి
- మణుగూరు మండల ప్రభుత్వ అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*



ప్రతి గ్రామంలో సమస్యలు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్నిశాఖల ప్రభుత్వ అధికారులు ప్రజాసమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన నిరుపేదలకు అందేలా కృషిచేయాలన్నారు. ప్రజలకు ఏసమస్య వచ్చినా తక్షణమే అధికారులు స్పందించి పరిష్కరించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందజేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి గ్రామంలో అమలుచేస్తూ ప్రజలకు ఇచ్చినమాటను నిలబెట్టుకుంటానని అన్నారు. ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని అధికారులతో సమస్యను పరిష్కరించేలా కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఆయాశాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

## పివైయల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్

టేకులపల్లి, ప్రభాతవార్త:

విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ లో విధులు నిర్వర్తిస్తున్నటువంటి కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని వారికి సమాన వేతనం కల్పించాలని తదితర డిమాండ్స్ గత మూడు రోజులు గా తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగల సంఘం నిర్వహిస్తున్న నిర్వహక ధర్నా కు ప్రగతిశీల యువజన సంఘం ( పివై యల్) వారికి మద్దతు తెలియజేస్తుంది అని జరిగిందని పి వై యల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యాశాఖలో అంకితభావంతో పనిచేసినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు కనీస ఉద్యోగ భద్రత లేకుండా సమాన వేతనం లేకుండా ఎన్నో రకాల సమస్యల తోటి ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా కూడా ఈ ప్రభుత్వనికి అర్థం కావడం లేదా అని ప్రభుత్వం పై ఆవేదన వ్యక్తం చేశారు. విద్య రంగంలో సమగ్ర శిక్ష అభియాన్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. అంతేగాకుండా సమగ్ర శిక్షలు పనిచేసినటువంటి ఉద్యోగులను రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ల ద్వారా వ్రాత పరీక్ష చే ఎంపిక కనబరిచినవారిని కలెక్టర్ గారి కమిటీ ద్వారా ఆయా స్థానాలలోకి తీసుకోవడం జరుగుతుంది. అయినా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20వేల మంది ఉద్యోగులు పాఠశాల మెరిట్ కోసం కృషి చేస్తున్నారు. అటువంటి ఉద్యోగులను తమకున్న అనుభవం దృష్ట్యా వారిని ఇప్పటికీనా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రెగ్యులరైజ్ చేయకపోవడం కనీస వేతనం కల్పించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఈ విషయమై వారు గత కొన్ని రోజుల నుండి నిరసన కార్యక్రమాలను చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి ఆర్థిక వెనకబాటును మరియు స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పి. వై. యల్ తరపున వారికి మద్దతు తెలియజేస్తూ వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు భూక్య. లక్ష్మణ్, తోటకూరి. సతీష్ పాల్గొన్నారు.

## జీఎంకు బీసీ సంఘం నేతలు ఘన సన్మానం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు ఏరియా జీఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీసం కృష్ణయ్యను ఏరియా బీసీ సంఘం నేతలు ఘనంగా సన్మానం చేశారు. ఏరియా బీసీ సంఘం ప్రెసిడెంట్, జేకే ఓసీ మేనేజర్ పులి పూర్ణచందర్, ఏజీఎం(ఐఈడీ) గిరిధర్, డీజీఎం పర్సనల్ గామాలపాటి మెహన్‌రావు, బీసీ సంఘం కార్యదర్శి ఎస్‌విఎస్‌ఎన్ రాజు, ఉపాధ్యక్షుడు బండారు కోటసాంబయ్య, కోశాధికారి గుగ్గిళ్ళ యాదగిరి జీఎంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా పురోభివృద్ధికి బీసీ సంఘం పూర్తి సహాయసహకారాలు ఉంటాయన్నారు. ఏరియాలో నూతన గనుల ఏర్పాటు, పూసపల్లి ఉపరితలగని ప్రారంభం, ఉత్పత్తి, ఉత్పాదకతల్లో ఏరియాను సింగరేణిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పోతులూరి మాధవ్, పెద్దపోయిన శ్రీనివాస్, రామస్వామి, దాట్ల వెంకటేశ్వర్లు, నాగసత్తుల రాకేశ్, వేముల నరేశ్, గున్నాల విజయ్, పడాల నర్సింగరావు, ఎర్రబోయిన నాగేశ్వర్‌రావు, పెద్దిరెడ్డి రామచందర్, సింగారపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వర్క్‌షాప్‌లో 55వ వార్షిక భద్రత పక్షోత్సవాలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వర్క్‌షాప్‌లో 55వ వార్థిక భద్రత పక్షోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన పక్షోత్సవాలలో బాగంగా ఎన్.దామోదర్‌రావు, జీఎం ఈఅండ్‌ఎం కన్వీనర్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు అధికారులు, ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా వర్క్‌షాప్‌లో ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా రక్షణ సూత్రాలను పాటిస్తూ 0 ప్రమాదాల విభాగంగా గుర్తింపు పొందాలని అన్నారు. ఉద్యోగులు విధులతో పాటుగా ఇంటివద్ద నుంచే రక్షణ సూత్రాలను పాటించడం అలవరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా 47 లెవల్ సబ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. జేకే కాలనీల్లో పలు క్వార్టర్స్‌ను పరిశీలించి ప్రమాదరహితంగా ఎలక్ట్రికల్ వస్తువులను వినియోగిస్తున్నారో వారికి బహుమతులను సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.అప్పారావు, నరేందర్, రాజ్‌కుమార్, నాగరాజు, కోదండ రాం, మంద గోపాల్, ఏ.ఎస్.ఓ రామస్వామి, డీజీఎం నాగరాజునాయక్, డీ.వై.ఎస్.ఇ పవన్‌కుమార్, గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి యుగందర్, ప్రాతినిధ్య సంఘం ఫిట్ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

## పట్టణంలో శరవేగంగా ఇంధిరమ్మ ఇళ్ల సర్వే



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇచ్చిన హామీ ఇందిరమ్మ ఇళ్లు. ఈ హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తు దారులకు సంబందించిన సర్వే కోసం ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను సైతం తీసుకొచ్చింది. ఈ యాప్‌లో దరఖాస్తు దారులకు సంబందించి నేరుగా అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఆయా వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి నేరుగా వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. దరఖాస్తు దారులకు సంబందించిన ఫోటోలను, దరఖాస్తు దారుడు ఇందిరమ్మ ఇళ్లకు అర్హులాకాదా అనే అంశాలను పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. ఈ క్రమంలో ఇల్లెందు పట్టణంలోని ప్రతి వార్డులో వార్డు కౌన్సిలర్‌తో పాటుగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సర్వేలో పాల్గొంటున్నారు. పట్టణంలోని 11, 12, 22తో పాటు పలు వార్డుల్లో సర్వే చేపట్టారు. ఈ సర్వే అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను ఎంపిక చేయనున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొంటున్నారు. పట్టణంలో చాలా మంది ఇళ్లులేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయని అన్నారు. 11వ వార్డులో కమిటీ సభ్యులు గోచికొండ శ్రీదేవి, కౌన్సిలర్ జేకే శ్రీను, 12వ వార్డులో సిలివేరు అనిత సత్యనారాయణ, పెద్దినేని హరినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి లాప్‌టాప్ వితరణ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందుకు చెందిన నిరుపేద విద్యార్థి కందాల రితిక్ బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న నేపథ్యంలో లాప్‌టాప్‌లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని బీఆర్‌ఎస్ ఫౌండర్ దిండిగాల రాజేందర్ ద్వారా తెలుసుకున్న చేతన్ ఫౌండేషన్ విద్యార్థికి లాప్‌టాప్‌ను వితరణగా అందజేసింది. చేతన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవాస భారతీయుడు. రవికుమార్ విషయం తెలుపగా లాప్‌టాప్‌ను పంపించంగా ఆ లాప్‌టాప్‌ను దిండిగాల రాజేందర్ కార్యాలయం వద్ద విద్యార్థికి అందజేశారు.రాజేందర్ మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలకు, వికలాంగులకు, కరోనా సమయంలో ప్రజలకు చేతన్ ఫౌండేషన్ అందించిన తోడ్పాటు మరువలేనిదని అన్నారు. సహాయం కోసం ఎదురుచూసే వారికి మీమున్నామంటూ ముందుకొస్తూ ఆర్థికంగా, వస్తురూపేనా ఆదుకుంటున్న చేతన్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.రంగనాథ్, సిలివేరి సత్యనారాయణ, ఎండి.జాఫర్, హుస్సేన్ జాఫర్, అజ్మీరా భావుసింగ్, అబ్దుల్‌నబి, గిన్నారపు రాజేష్, సయ్యద్‌బాబా, మునిగంటి శివ, పాలడుగు రాజశేఖర్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## తెలంగాణ తాసిల్దార్ అసోసియేషన్‌జిల్లా అధ్యక్షులుగా కోట రవికుమార్

ఇల్లందు డిసెంబర్ 13, ప్రభాతవార్త



తెలంగాణ తాసిల్దార్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా ఇల్లందు తాసిల్దార్ కోట రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కొత్తగూడెంలో జరిగిన జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం గురించి ప్రభుత్వం తీసుకోబోతున్న పలు నిర్ణయాలను స్వాగతిస్తూ సమావేశంలో జిల్లా కమిటీ తీర్మానం చేసిందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్‌ఎంపి డాక్టర్ మృతి


టేకులపల్లి, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టారం గ్రామానికి చెందిన కంగల లక్ష్మణ్(38) గురువారం రాత్రి ఇల్లందు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా.. మార్గం మధ్యలో తొమ్మిదోమైలు తండా సమీపంలోని మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి దిమ్మెకు ఢీకొట్టింది. పక్కనే ఉన్న పొదల్లో పడి తలకి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి కావడంతో స్థానికులు ఎవరు గమనించలేదు. శుక్రవారం ఉదయం స్థానికులు సమాచారంతో టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్, సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేశహాన్ని స్వాధీనం చేసుకొని శవ పరీక్ష నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ట్రైకార్ పెండింగ్ రుణాలకు నిధులు విడుదల చేయాలని వినతి....

టేకులపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కు ట్రైకార్ పెండింగ్ రుణాలకు నిధులు విడుదల చేయాలని బెల్లయ్య నాయక్ ను కలిసి ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా చందర్ సింగ్ వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా చందర్ సింగ్ కలిసి ట్రైకార్ రుణాల పెండింగ్ నిధులను విడుదల చేయాలని , నూతన ఆర్థిక సంవత్సరానికి గాను అత్యధికంగా రుణాలు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

## రోడ్డు విస్తరణ పనులు తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

### డ్రైనేజీ పనులపై అసంతృప్తి



అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రైనేజీ నిర్మాణం వంకర టింకరగా ఉండటం, ఇతర పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ నామ్స్ ప్రకారం డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, అది కూడా తిన్నగా ఉండేటట్లు చూడాలని, ఏ ఒక్కరి కోసమో వంకరగా కట్టవద్దని సూచించారు. అదే విధంగా పంచాయతీలో పారిశుద్ధ్య లోపంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తకుప్పలు అధ్వానంగా ఉండటంపై పంచాయతీ కార్యదర్శిని పిలిచి అడిగారు. అదే విధంగా పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## బస్తీదవాఖానను హనుమాన్ గుడి సమీపంలో నిర్మించాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ప్రజలవద్దకే వైద్యం అనే నినాదంతో బస్తీలలో వైద్యం అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయం మేరకు నిర్మితమవుతున్న బస్తీదవాఖానలను బస్తీప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని టీఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బోశాల దుర్గారావు, రాష్ట్ర నాయకులు మేకల శ్యామ్ కోరారు. ఇల్లెందు పట్టణంలోని 2వ వార్డు ఇల్లెందులపాడులో నిర్మించనున్న బస్తీదవాఖానను వార్డులోని హనుమాన్ గుడి సమీపంలో నిర్మించాలని బస్తీవాసులు కోరుతున్నారని తెలిపారు. ఎంతో వెనుకబడిన ప్రాంతంగా, దళితులు అధికంగా ఉండే హనుమాన్ గుడి ప్రాంతంలో బస్తీ దవాఖానను నిర్మించినట్లైతే అందరికీ సౌలభ్యంగా ఉంటుందని, ఇల్లెందు అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మంజూరైన బస్తీదవాఖానను అందరికీ ఆమోదయోగ్యమైన ప్రదేశంలో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు మంత్రులు, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్‌ను కోరారు. హనుమాన్ గుడి ప్రాంతంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణంనకు తామంతా సహకరిస్తామని పేర్కొన్నారు. ప్రజాభీష్టం మేరకు ప్రైమరీ హెల్త్‌సెంటర్ నిర్మాణంను త్వరితగతిన నిర్మించి బస్తీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బస్తీవాసులంగా తమవంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు.

## జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ములకలపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ములకలపల్లి మండలానికి చెందిన బాదావత్ భద్రు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టిజిటిప రాష్ట్ర ప్రెసిడెంట్ ఎస్ రాములు, జనరల్ సెక్రటరీ వి భిక్షం, విఆర్‌ఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టిజిఆర్ఎస్ఎ ఆవిర్భావం ఆవశ్యకత, గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం గురించి చర్చించారు. అన్ని క్యాడర్‌లలో ఉన్న ఉద్యోగుల సర్వీస్ సంబంధించిన, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన విషయంలో రెవెన్యూ జెఎసి చైర్మన్ వి లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షులుగా ములకలపల్లి మండల ఆర్ఐ భద్రు నాయక్ ఎన్నిక కాగా సెక్రటరీగా గుండు రాజులు, మహిళా అధ్యక్షురాలిగా ప్రసన్న ఎన్నుకున్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయాలి



దమ్మపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ సర్వే నిర్వహించాలని అశ్వారావుపేట నియోజకవర శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆర్లపెంట గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే విధానాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన అధికారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా జరగాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఆ లక్ష్యం నెరవేరాలంటే ప్రతీ ఒక్కరి సమాచారం జాగ్రత్తగా సేకరించాలన్నారు. అర్హులైన ఏ ఒక్కరికి నష్ట జరగొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన యూత్ ప్రెసిడెంట్ వేముల నరేష్

దమ్మపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:



మండల కాంగ్రెస్ పార్టీ తొలి యూత్ అధ్యక్షులుగా ఎన్నికైన వేముల నరేష్ బాబు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండలంలోని గండుగులపల్లిలో తుమ్మల స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని మండల అభివృద్ధికి మరింతగా సహకరించి అభివృద్ధి చేయాలని తుమ్మలను కోరారు. కాంగ్రెస్ పార్టీలోకి యూత్‌ని తీసుకువచ్చి భావితరాలకు ఒక ఆదర్శనాయకుడిగా నిలవాలని తుమ్మల సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనమా గాంధీ ఉన్నారు.

## అంగన్‌వాడీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

అంగన్‌వాడీ విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. శుక్రవారం స్థానిక గెస్ట్‌హౌస్ ఏరియాలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 29 అంగన్‌వాడీ సెంటర్‌లలో చదువుతున్న 509 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాలు, గర్భవతులకు సీమంతపు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సిడిపిఓ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను తనిఖీ చేసిన జెడ్పీ సిఇఓ

అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:



మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ సిఇఓ బి నాగలక్ష్మి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వే సిబ్బంది సర్వేను పారదర్శకంగా నిర్వహించి నిజమైన లబ్దిదారులను గుర్తించాలని సూచించారు. అనంతరం పాత మండల పరిషత్ కార్యాలయ స్థితి గతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## కాకా కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ



దమ్మపేట రూరల్, డిశంబర్ 13, ప్రభాతవార్త :

స్థానికం మండల పరిదిలోని అంకంపాలెంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాకా చెన్నారావు ,శిరీష ల కుమార్తె అన్విత (5 నెలలు) మృతి చెందగా వారి కుటుంభసభ్యులను అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం పరామర్శించారు. మండల యేత్ కాంగ్రేస్ అధ్యక్షుడు కాకా రమేష్ సోదరుడైన చెన్నారావు గత కొంతకాలంగా మాజీ జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు వ్యక్తిగత కార్ డ్రైవర్‌గా విధులు నిర్వమించారు. వీరి కుమార్తె కు 5 నెలల వయస్సులోనే గుండెకు అసంబంధించిన వ్యాధి సోకడంతో వివిద వైద్యశాలలో వైద్యం అందించినప్పటికీ ప్రయోజనం లేక పోయేసరికి గత వారం రోజుల క్రితం మృతి చెందిన సంగతి తెలుసుకున్నారు. అన్విత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్, రమేష్ తదితరులు ఉన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ఎంఎల్ఏ ప్రత్యేక పూజలు



దమ్మపేట రూరల్, డిశంబర్ 13, ప్రభాతవార్త :

స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ శుక్రవారం ప్రత్యేక పూజలు గావించారు. ముందుగా ఆలయ కమిటీ అధ్యక్షులు పసుమర్తి రామచంద్రరావు, కార్యదర్శి పసుమర్తి సత్యనారాయాణ, అర్చకులు శ్రీనివాసాచార్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో ఎంఎల్ఏ ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం కమిటీ సభ్యులు జారే ను శాలువాతో గౌరవంగా సత్కరించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామి చ్చారు. ప్రభుత్వం ద్వారా విడుదలైన ఆలయ అభివృద్ధి నిధులను దేవాదాయ శాఖ వారి నుండి ఆర్ధిక చెల్లింపులు లేకుండి మంజూరు చేయించాలని కమిటీ సభ్యులు కోరారు. అందుకు సానుకూలంగా ఆయన స్పందించి సంబంధిత శాఖాధికారులతో చర్చిస్తామని అన్నారు. కార్యక్రంలో గ్రామస్థులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన డ్వాక్రా ఉద్యోగులు

దమ్మపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణను శుక్రవారం డ్వాక్రా ఉద్యోగులు కలవడం జరిగింది. మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జారెను కలుసుకున్న వెలుగు సిసిలు, విఓఎలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే జారెకు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జారె సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు.

# రుణమాఫీ జరగని రైతుల పరిస్థితి అగమ్య గోచరం!



*కారేపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త*

ఒకవైపు ప్రభుత్వ నిబంధన, మరోవైపు బ్యాంకు అధికారుల వ్యవహార శైలితో రూ.2 లక్షలకుపైగా పంట రుణాలు ఉన్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది సింగరేణి మండలం 41 గ్రామ పంచాయతీలలో సుమారు 7000 మంది రైతులకు గాను కేవలం ఇప్పటివరకు 4859 రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగినట్లు తెలుస్తుంది. మిగతా 2000 మందికి పైగా రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉంది. రూ.2 లక్షలకుపైగా రుణాలు ఉన్న రైతులు ఆ పై మొత్తాన్ని బ్యాంకులకు చెల్లిస్తేనే రూ.2 లక్షలు మాఫీ చేస్తామని, లేదంటే మాఫీ వర్తించదని ప్రచారాలు జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఆయా రైతులు అప్పో సప్పో చేసి, రెండు లక్షలకు మించి ఉన్న బ్యాలెన్స్ను చెల్లించేందుకు బ్యాంకులకు వెళ్తున్నారు. అయితే, బ్యాంకు అధికారులు మాత్రం నిరాకరిస్తున్నారనే ఫిర్యాదులొస్తున్నాయి. ఖిరూ.2 లక్షల కన్నా ఎక్కువ ఉన్న మొత్తాన్ని ఇప్పుడు చెల్లించాల్సి న అవసరం లేదుఖి అని బ్యాంకు అధికారులు చెప్తున్నట్టు తెలిసింది. మండలంలో పలు బ్యాంకులు రైతులను వెనక్కి పంపించినట్టు సమాచారం. దీంతో తాము రుణం చెల్లిస్తామంటే ఎందుకు తీసుకోరంటూ రైతులు బ్యాంకర్లతో ఘర్షణలకు దిగుతున్నారు. మీరు కట్టించుకోకపోతే తమకు రుణమాఫీ ఎలా అవుతుందని నిలదీస్తున్నారు. బ్యాంకు అధికారులు మాత్రం తమకేమీ తెలియదని, తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని చేతులెత్తేస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రూ.2 లక్షలకుపైగా రుణాలు గల రైతులకు రుణమాఫీ కావడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం పైనే అనేక మంది రైతులు నిరీక్షిస్తున్నారు.

# సమస్యలు పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పోరాడతాం..

*వైరా, డిసెంబర్13,ప్రభాతవార్త:*



సీతారామ ప్రాజెక్ట్ కాల్వ నిర్మాణం కోసం వైరా నియోజకవర్గంలో జూలురుపాడు, ఏన్కూరు గిరిజన మండలాల రైతులు ఇచ్చిన 136 ఎకరాల భూములకు ఎకరానికి రూ.40లక్షలు చొప్పున పరిహారం వెంటనే ఇవ్వాలని సిపిఎం వైరా డివిజన్ కమిటీ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వైరా బోడేపూడి భవన్లో ఏరానపటు చేసిన విలేకరుల సమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డివిజన్వ్యాప్తంగా ఉన్న సమస్యలను ప్రస్తావించి వాటితో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక గిరిజన తండాలు గ్రామాలు కలిగిన పెద్ద మండలం కారేపల్లిలో వైద్యసదుపాయం నామ మాత్రమేనని, కనీసం అత్యవసర సేవలకు 108 వాహనం కూడా లేని మండలాగా ఉందని భూక్యా వీరభద్రం ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లిలో 50 పడకల ఆసుపత్రి మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని అన్నారు. వైరా, కొణిజర్ల మండలాల్లో కాందిశీకుల భూములు, సింగరాయపాలెంలో జాగిర్దార్ భూములు ఉన్నాయని, వాటిని స్థానిక రైతులు సేద్యం చేసుకుంటున్నారు. కాని వారికి భూములపై హక్కులు కల్పించకుండా వారికి ప్రభుత్వం నుండి వచ్చే రైతు భరోసా బ్యాంకు రుణాలు వర్తించడం లేదని, స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్ల కావస్తున్నా ఆ భూములపై రైతులకు ప్రభుత్వాలు హక్కులు కల్పించకపోవడం దారుణమన్నారు. వైరా నియోజకవర్గంలో కారేపల్లి, ఏన్కూరు, కామేపల్లి, కొణిజర్ల, జూలురుపాడు మండలాల్లో పోడు భూములకు పట్టాలివ్వాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని, భూక్యా వీరభద్రం డిమాండ్ చేసూనత పోడు కోసం సిపిఎంతోకలిసి ఉద్యమం చేసిన పార్టీ అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం కూడా పోడు రైతుల గోడు పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. పల్లిపాడు నుండి ఏన్కూరు వెళ్ళు ఆర్అండ్బి రోడ్డుపై వైరా ప్రాజెక్ట్లోకి వరదనీరు వచ్చే పగిడేరు వాగుపై తీగలబంజర, అంజనాపురం వద్ద హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు. ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళ్ళు మంజూరు చేస్తున్నట్లు చెబుతుందని, జిల్లాలో ఎస్టి నియోజకవర్గంగా ఉన్న వైరాకు అవి ఏ మాత్రం చాలవని, గిరిజన మండలాలకు మరో వెయ్యి ఇళ్ళు అదనంగా మంజూరు చేయాలని, అందుకఉ వైరా ఎమ్మెల్యే రాందాస్నాయక్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ప్రభుత్వ కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు మంజూరు అయిన ఇళ్ళతో పాటు మరికొన్ని ఇళ్ళు మంజూరు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందరికి రునమాఫి చేసినట్లు చెప్పడం సరికాదని, జిల్లాలో లక్ష మందికి పైగా రుణమాఫి కాని రైతులు ఉన్నారని అన్నారు. అందువలన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫి చేసి మాట నిలుపుకోవాలని హితవు పలికారు. పత్తి పంటకు పుట్టినిల్లుగా ఉన్న జూలురుపాడు, ఏన్కూరు మండలాలకు సంబంధించి ఏన్కూరులో సిసిఐ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో 8 ఆశ్రమ పాఠశాలు, గురుకుల పాఠశాల, కళాశాలలు ఉన్నాయని, వాటిలో ఫ్యాకల్టీ, మెనూ, డార్మెట్రీలు అధ్వానంగా ఉన్నాయని, 600 మంది విద్యార్థులు ఉన్నచోట 10,15 మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులు ప్రణాళికాబద్దంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ళు పేదలందరికి అందేవిధంగా గ్రామసభల దొర ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు బేడీలు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, లగచర్లలో కాంగ్రేస్ ప్రభుత్వం అదేవిధంగా రైతులకు బేడీలు వేసిందని, ఇది ప్రజా పరిపాలన ఎట్లా అవుతుందని ప్రశ్నించారు. వెంటనే లగచర్ల గిరిజన రైతులను జైల్లో నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తమ ప్రభుత్వం వచ్చిన నెలలో ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకొని విజయోత్స వాలు జరుపుకుంటుందని, జర్నలిస్టులకు గజం స్థలం ఎక్కడా ఇవ్వలేదని విమర్శించారు. జర్నలిస్టులు వారి డిమాండ్ల సాధనకు చేసే ప్రతి పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతునిస్తుందని భూక్యా వీరభద్రం స్పష్టం చేస్తూ ఈ సమస్యలన్నింటిపై సిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తుందని కొణిజర్ల మండలం, సింగరాయపాలెంలోజరిగిన సిపిఎం వైరా డివిజన్ మూడో మహాసభలో ఆమోదించిన పలు సమస్యలపై ప్రవేశపెట్టిన తీర్మానాలు వెల్లడించారు. ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలుపరిచే దిశలో ఆలోచించాలని, కాలయాపనకు ప్రయత్నాలు చేయడాన్ని ప్రజలు సహించరని ఆయన హెచ్చరించారు. డివిజన్ కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కోసం సేకరించిన 560 ఎకరాలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నూతన డివిజన్ కమిటీ ఎన్నికైన సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావులు మాట్లాడారు. ఈ సమావేశంలో కె.నరేంద్ర, చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, బానోతు బన్సీలాల్, తూము సుధాకర్, వజ్జా రామారావు, బాదావత్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

*కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్లో శనివారం ఉదయం 9గంటల నుండి 10:30గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. మరమ్మత్తుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని పండితాపురం, కొత్తలింగాల, గోవింద్రాల, పాతలింగాల ఫీడర్లో ఉన్న గ్రామాలు పండితాపురం, అబ్బాస్పురం, కొత్తలింగాల, పాతలింగాల, గోవింద్రాల, గోవింద్రాల బంజరలో ఇండ్లకు, వ్యవసాయ బావులకు కంరెంటును నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ గృహ వినియోగదారులు, రైతులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## సర్వే ప్రక్రియను పరిశీలించిన ఎంపీఓ

*కారేపల్లి,డిసెంబర్ 10 ప్రభాతవార్త*



గ్రామపంచాయతీలకు ఇంటి పనుల ద్వారానే ఆదాయం సమకూర్తుందని ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు జల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాల్సిందిగా ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కోరారుఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్ర స్థాయిలో డేటా సేకరణ ప్రక్రియ మండల వ్యాప్తంగా ముమ్మరంగా జరగనుంది. ఈ సర్వేలో భాగంగా బాజు మళ్ళాయి గూడెంలో శుక్రవారం పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ సర్వే ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలని, రోజుకు 35 ఇండ్లను తగ్గకుండా సర్వే చేసి డేటాను నమోదు చేయాలని సూచించారుదరఖాస్తుదారుల్లో ఒంటరి మహిళ, దివ్యాంగులు, వితంతు మహిళలు ఉంటే వారి సమాచారాన్ని కూడా తప్పకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మల్టీ పర్పస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కారేపల్లిలో పర్యటించనున్న ఎమ్మెల్యే

*కారేపల్లి,డిసెంబర్ 13 ప్రభాతవార్త*

క్తారేపల్లిలో నేడు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పర్యటించనున్నారు. మండల కేంద్రంలోని కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ ను లాంచనంగా ప్రారంభించనున్నారు. అనంతరం వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించనున్నారు. తదుపరి పేరేపల్లిలో వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ తెలిపారు. మండల కార్యకర్తలు స్థానికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## కారేపల్లిలో జీవాలకు వాక్సిన్ పంపిణి



*కారేపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

పశువైద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లిలో గొర్రెలు, మేకలకు చీడపారుడు టీకాలను వేశారు. జీవాలకుసీజనల్ వ్యాధులు రాకుండా నివారించటానికి పశువైద్యశాఖ ఉచితంగా పంపిణి చేస్తుంది. కారేపల్లిలో నిర్వహించిన టీకాల కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కే.శ్యామల మాట్లాడుతూ చీడపారుడుతో జీవాలు కుశించి పోతాయన్నారు. వ్యాదులు రాకుండా ముందస్తుగా గొర్రెలు, మేకలకు టీకాలు వేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో గోపాల మిత్ర రేగళ్ల మంగయ్య, ఓఎస్కే.రవి పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షుడిగా గుండెల రవి

*వైరా, డిసెంబర్13,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షుడిగా వైరాకు చెందిన గుండెల రవిను నియమించినట్లుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రరమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కొడుమూరు దయాకర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ సమక్షంలో వారిని నియమించి భవిష్యత్తులో చేయాల్సిన కార్యచరణ ప్రణాళికను వివరించగా కల్వ సుజాత అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు గ్రంధి ప్రవీణ్ కుమార్, తాటికొండ రాము శుభాకాంక్షలు తెలియజేశారు.

# కిష్టారం భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించండి



సత్తుపల్లి డిసెంబరు 13 (ప్రభాతవార్త)

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన రైతులకు ఎకరానికి 30 లక్షల రూపాయలు చొప్పున చెల్లించాలని కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సింగరేణిఅధికారుల లను రైతులు కోరారు. కిష్టారం ఓపెన్ కాస్ట్ తిమ్మన కుంట 36.12 ఎకరాల రైతులు భూమి సింగరేణి కి అవసరమైన దృష్ట్యా మాకు ఎకరానికి 30 లక్షల రూపాయలు చొప్పున మరియు భూములు కోల్పోతున్న ప్రతి ఇంటికొక ఉద్యోగం చొప్పున కొద్ది గొప్ప మిగిలిన భూమి సైతం సింగరేణి తీసుకునేటట్లు నిర్వాసిత రైతులు అధికారులను కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఓసీలో భూమి కోల్పోతున్న కిష్టారం రైతులతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ కుమార్ జేవీఆర్ కిష్టారం ఓసి ప్రాజెక్ట్ అధికారులు ఎన్.వి.ఆర్ ప్రహ్లాదు ఎంవి నరసింహారావులతో రైతులు కలిసి చర్చించడం జరిగింది. కిష్టారం ఓసి కి పైన తెలిపిన భూమి అవసరం ఉన్నందున ఎకరంకు పాతిక లక్షల చొప్పున ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు రైతులకువివరించటం జరిగింది. రైతుల తరపున గ్రామానికిచెందినఉడతనేనిఅప్పారావునరుకుల్లాఅప్పారావు హాజరయ్యారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని కుర్నవల్లి 33/11 కెవి సబ్‌స్టేషన్‌నందు మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం గం. 8.30ల నుండి గం. 10.30ల వరకు మండల పరిధిలోని బస్వాపురం, కలకొడిమ, కుర్నవల్లి, ముద్దునూరు, కేశవాపురం, రంగాపురం, పుణ్యపురం తదితర ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కుర్నవల్లి విద్యుత్ ఎఈ దారా కృష్ణకాంత్ విజ్ఞప్తి చేశారు. కావున ఆయా గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## అరుణాచలేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే కోరం

కామేపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)



ప్రతి సంవత్సరం ఇదే భరణి, కృతికా నక్షత్రం రోజున అరుణాచలంలో మహా దీపోత్సవం (మహాజ్యోతి సందర్శన) జరుగుతుంది. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, రాష్ట్ర నీటి పారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, చంద్రశేఖరీలు అరుణగిరి ప్రదక్షిణం చేసి మహాజ్యోతిని సందర్శించి అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు. అనంతరం వేలాది మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ మహాజ్యోతి దర్శనం, స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ నుండి ఇతర రాష్ట్రాల నుండి ఈ దివ్యజోతి సందర్శనం కొరకు లక్షలాది భక్తులు తరలిరావడం గొప్ప విశేషం. ఈ రోజున పవిత్రమైన అరుణాచలంలో గిరి పై మహాజ్యోతి ప్రారంభమైనాక అరుణాచలంలో దీపాలు వెలిగిస్తారు. పవిత్రమైన ఈ రోజున గిరి ప్రదక్షిణ చేస్తే 1000సార్లు ప్రదక్షిణ చేసినట్లుగా ఫలితం ఉంటుందని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో కటకం శ్రీనివాసరావు, చంద్రశేఖర్, మహేష్ స్వామి, వేణు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### యుటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

కామేపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

సత్తుపల్లిలో ఈనెల 14,15 తేదీలలో జరగనున్న యుటీఎఫ్ జిల్లా 6వ,మహాసభలను విజయవంతం చేయాలని కామేపల్లి మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎన్.శ్రీనివాసరావు, జె.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు శుక్రవారం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గోవిందాల, పాతలింగాల, పొన్నెకల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి విద్యా సదస్సు, మహాసభలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి జి.మోహన్‌రావు, జి.సత్యం, వేణు, లక్పతి, ఎంనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేంసూర్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



వేంసూర్,డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

వేంసూర్ 6 వ సెక్టార్ అంగనవాడి కేంద్రం నందు శుక్రవారం రోజు సెక్టార్ సూపర్వైజర్ కమల ఆధ్వర్యం లో పిల్లలకు అక్షరాభ్యాసం మరియు అన్నప్రాసన ఈవెంట్ నిర్వహించారు, మరియు గర్భిణీలు,బాలింతలకు పోషకాహారం గురించి చిన్నపిల్లల ఆరోగ్యం గురించి వివరించారు, ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి,తల్లులు చిన్నపిల్లలు అన్విత,చేతన్ మరియు ఆయా తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల హాస్టల్ సందర్శించి న ఆర్డిఓ, డాక్టర్ మట్టా



సత్తుపల్లి డిసెంబర్ 13 (ప్రభాత వార్త)

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న గిరిజన బాలికల హాస్టల్ వసతి గృహాన్ని కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ కుమార్ శుక్రవారం సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వసతి గృహాల్లో ఉండి విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం జరిగిందని కొత్త మెనూ అదనపు చార్జీలు పెంచడం జరిగిందని మెనూ అమలు తీరు హాస్టల్లో పిల్లలకు అందిస్తున్న భోజనం తదితర విషయాల గురించి బాలికలను డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ తక్షణం నిర్మించాలని డాక్టర్ మట్ట దయానంద అధికారులకు సూచించారు. హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రత గురించి హాస్టల్ వార్డెన్ మాధవికి పలు సూచనలు చేశారు. వారి వెంట సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు కమలపాషా తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కల్లూరు, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)

కల్లూరు సబ్ స్టేషన్ పరిధిలోని కల్లూరు, లోకారం, పుల్లయ్య బంజర, లక్ష్మాతండా, హనుమతండా, చాంద్యతండ,జిడి బోయినపల్లి, బోడిమల్లె, వాచ్యానాయక్ తండా, కె. నారాయణపురం, ఏ. నారాయణపురం, కప్పలబంధం, పేరువంచ, పి.వెంకటాపురం, కిష్టయ్య బంజర్, గన్యాతండ తదితర గ్రామాలలో కల్లూరు పట్టణ సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.00ల నుండి ఉదయం గం. 11.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఏఇ ఆపరేషన్ వెంకటేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కావున ఆయా గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి...

కామేపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనకలిగి ఉండాలని తద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. కామేపల్లి షిర్డీ సాయిబాబా మందిరంలో శుక్రవారం వైభవంగా జరిగిన అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొండ్రు పుల్లయ్య గురుస్వామి, ఆరుద్ర బ్రహ్మం గురుస్వామి, భూక్యా సామ్య గురుస్వాముల నేతృత్వంలో అత్యంత వైభవంగా పడిపూజ నిర్వహించారు. తొలుత అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, విశేష పూజలు జరిపారు. అదే సమయంలో అవధూతేంద్ర భక్తమండలి సభ్యులు నాగబండి హనుమంతరావు, పెరుగు సైదులు ల నేతృత్వంతో భగవాన్ నామ సంకీర్తన జరుగుతుండగా ఆలయ మంతా అయ్యప్ప నామంతో మారుమ్రోగింది. ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉంది.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## శబరిమలై కొండకు వెళ్తున్న స్వాములు



సత్తుపల్లిడిసెంబర్ 13 (ప్రభాతవార్త)


తాళ్లమడ గ్రామం నుండి దాదాపు 50 మంది స్వాములు పైగా 41 రోజులు దీక్ష పూర్తి చేసి ఇరుముడి కట్టకుని 37 సార్లు దీక్ష చేసి శబరికొండకు వెళ్లి వచ్చిన గురుస్వామి బ్రహ్మశ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ హరిహరాత్మజ అయ్యప్పస్వామి దేవాలయంలో దర్శనం చేసుకుని నగర సంకీర్తన చేస్తూ సత్తుపల్లి పట్టణంలో ఇరుముడులతో ఊరేగింపుగా శబరి కొండకు బయలుదేరారు దాదాపు మూడు గంటలు సాగిన ఈ నగర సంకీర్తన సత్తుపల్లి పట్టణంలో భక్తులను ప్రముఖులను ఎంతో ఆనందపరిచాయి ఇరుముడులకు, స్వాములకు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు స్వాములతో పాటు దీక్షలో లేనివారు కూడా స్వామివారి శరణాలు చెబుతూ వారితో పాటు నడుచుకుంటూ నగర సంకీర్తన చేశారు వీరికి అండగా తాళ్లమడ వాస్తవ్యులు శ్రీ రమేష్ గురుస్వామి శ్రీ మల్లిరెడ్డి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# బొగ్గు ఉత్పత్తి సాధనలో "సత్తుపల్లి" అగ్రస్థానంలో నిలవాలి

**నాణ్యతతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి: జిఎం**

సత్తుపల్లి డిసెంబర్ 13 (ప్రభాత వార్త)

సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి



ని చేరుకోవడంలో కొత్తగూడెం ఏరియా లోని సత్తుపల్లి ముఖ్య పాత్ర పోషించాలని జనరల్ మేనేజర్ హైదరాబాద్(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియాలో ముందుగా సత్తుపల్లి లోని జేవీఆర్ ఓపెన్ కాస్టు కిష్టారం ఓపెన్ కాస్టు గనులు అనంతరం జేవీఆర్ సిహెచ్పిని పరిశీలించి ప్రాజెక్ట్ అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు ఎంవి నరసింహారావులతో జిఎం సుభాని మాట్లాడారు. బొగ్గు రవాణా తీరును ప్రత్యక్షంగా పరిశీలించినాణ్యత ప్రమాణాల విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలని సూచించారు. అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులతో మాట్లాడుతూ... బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. వచ్చే వేసవిలో బొగ్గు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని థర్మల్ కేంద్రాలకు కొరత లేకుండా బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలన్నారు. ప్రత్యేకంగా బొగ్గు రవాణాలో ఏ సమస్యలు లేకుండా చూసుకోవాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాల లని జిఎం సుభాని సూచించారు. మరింత పకడ్బందీగా పర్యావరణ హిత చర్యలు అమలు తెలుపుతూ నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైల్వే వ్యాగన్ల ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా అను ఆయన అధికారులతో జిఎం సమీక్షించారు. ఆర్థిక సంవత్సరం లో ఇంకా మిగిలి ఉన్న 100 రోజుల కాలంలో మరింత పకడ్బందీగా బొగ్గు రవాణా లక్ష్యాలను జరపాలని సూచించారు. అలాగే కొత్తగూడెంలోని కిష్టారం ఓపెన్ కాస్టు ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి బొగ్గు ఉత్పత్తి కార్యకలాపాలను జిఎం సుభాని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు, డీజిఎం (ఈ ఎం) జే.వి.ఆర్ సి హెచ్.పి కే.సోమశేఖర రావు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌లో ప్రతిభ చూపిన మోడల్ స్కూల్ విద్యార్థులు



పెనుబల్లి, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు సీఎం కప్‌లో ప్రతిభ కనబరచి మండల స్థాయిలో అనేక బహుమతులు పొందారు. జే. మహేష్ 300 మీటర్ల రన్నింగ్, 1500 మీటర్ల రన్నింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు. జావెలింగ్ త్రో విభాగంలో ఆర్. హేమంత్ ద్వితీయ స్థానం సాధించాడు. ఖో ఖో, కబడ్డీ విభాగాల్లో సంతోష్, రాఘవేంద్ర గ్రూపులు జిల్లాకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ టి.బి. రూపస్, పిడి సార్ దుర్గయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ యోగా చేయాలి



పెనుబల్లి, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)

ప్రతి ఒక్కరూ యోగా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సూచించారు. ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ రెండవ వార్షికోత్సవ వేడుకలను మండల పరిధిలోని వి.ఎం. బంజర్ గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై యోగా గురువులు, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు రామకృష్ణ, హోమియోపతి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగినేని రమేష్, వంగా నిరంజన్ గౌడ్ తదితరులు న్నారు.

## రైతుకు బేడిలు వేసి ఆసుపత్రికి తరలించడం అమానుషం



వైరా, డిసెంబర్13,(ప్రభాతవార్త):

లగచర్ల ఫార్మా కంపెనీల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూసేకరణకి వ్యతిరేకంగా జరిగిన రైతు పోరాటంలో జైలులో ఉన్న రైతు హిర్యానాయక్‌కు గుండెపోటు వచ్చి వైద్యం కోసం ఆసుపత్రికి చేతులకు సంకెళ్ల వేసి పోలీసులు తరలించడం అమానుష చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. రైతుకు సంకెళ్ళను నిరసిస్తూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి మల్లెంపాటి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లగచర్లలో ఫార్మా కంపెనీల కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి కూడా రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోకపోగా జైల్లో ఉన్న రైతుకు చాతిలో నొప్పి వస్తే ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆసుపత్రికి తరలించాలి. అలాకాకుండా సంకెళ్ల వేసి ఇబ్బందులకు గురిచేయడం అమానుషం అని అన్నారు. సంఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, జిల్లా కమిటీ సభ్యులు బాజాల శ్రీనివాసరావు, వడ్డమూడి మధు, సిఐటియు నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, మచ్చా కృష్ణమూర్తి, కొంగర సుధాకర్, మాడపాటి రాజేష్, దోసపాటి పుల్లయ్య, పూనాటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయాలని మంత్రికి సిపిఎం వినతి



కూసుమంచి, డిసెంబర్ 13 ( ప్రభాతవార్త )

:రాష్ట్రవ్యాప్తంగా రూ.2 లక్షల వ్యవసాయ పెట్టుబడుల కోసం వివిధ బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతులందరికీ తక్షణమే అమలు చేయాలని, అలాగే ఇంతవరకు రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని కోరుతూ.. శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులకు ఎక్కడెక్కడ.. రుణమాఫీ కాలేదో.? పరిశీలించి, రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ అమలు అయ్యేవిధంగా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్(రాజు) పాలేరు డివిజన్ నాయకులు మల్లెల సన్మాతరావు, యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బదేటి శీను,మండల కమిటీ సభ్యులు కర్ణబాబు,పందిరి వీరారెడ్డి, తాళ్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులు అప్రమత్తంగా ఉండాలి ఏవో రామడుగు వాణి



కూసుమంచి, డిసెంబర్ 13 ( ప్రభాతవార్త ) :

కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న లో కత్తెర పురుగు ఆశించినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. ఈ కత్తెర పురుగు మొదటి దశ లార్వాలు ఆకులోని పత్ర హరితాన్ని తినడం వల్ల ఆకులపై తెల్లటి పొర ఏర్పడుతుంది. రెండు మరియు మూడో దశ లార్వాలు ఆకుసుడులలో ఉండి రంధ్రాలు చేసుకుంటూ తినడం వల్ల విచ్చుకున్న ఆకుల్లో వరుసగా రంధ్రాలు ఏర్పడతాయి. ఎదిగిన లార్వాదశలో ఆకులను బయట నుండి లోపలి వైపుకు తినేస్తాయి. ఈ కత్తెరపురుగు యొక్క ఉధృతిని గమనించడానికి పంట వేసిన వారం రోజుల నుండి ఎకరానికి నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలనీ సూచించారు.కత్తెర పురుగు నివారణకు స్పైనోసాడ్ 0.3 మిల్లీలీటర్లు లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా ఎకరానికి 10 కిలోల తవుడు రెండు కిలోల బెల్లం రెండు మూడు లీటర్ల నీరు కలిపి ఈ మిశ్రమాన్ని 24 గంటలు పులియబెట్టి, దీనికి 100 గ్రాములు తయోడికార్బ్ మందును కలిపి విషపు ఎర తయారు చేసుకోవాలి. ఈ విషపు ఎరను మొక్క సుడిలో ఉదయం లేదా సాయంత్రం వేసుకోవడం వల్ల ఎదిగిన లార్వాలను నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించిన ఏపూరి లతాదేవి

కామేపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):

భారత కమ్యూనిస్టు పార్టీ 99 వసంతాలు పూర్తి చేసుకుని శత వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి శుక్రవారం 2025 సంవత్సరం సభ్యత్వం స్వీకరించారు.గత 35సంవత్సరాలుగా పార్టీలో సభ్యురాలుగా అనేక నాయకత్వ బాధ్యతల్లో ఏపూరి లతాదేవి కొనసాగుతున్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## నేటి నుంచి యుటిఎఫ్ జిల్లా మహాసభలు

నేలకొండపల్లి, (ప్రభాతవార్త):



ఈ నెల 14,15వ తేదీలలో సత్తుపల్లిలో జరుగనున్న టిఎస్ యుటిఎఫ్ ఆరవ జిల్లా విద్యా మహాసభలను జయప్రదం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా బాధ్యులు ఆర్.అరవింద్‌కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు జరిగిన మండల టిఎస్ యుటిఎఫ్ కార్యవర్గ సమావేశంలో మహాసభల పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అరవింద్‌కుమార్ మాట్లాడుతూ ఈ మహాసభలలో గత మూడేళ్లుగా టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పై నిర్వహించిన పోరాటాలు, ఫలితాల పై ఈ మహాసభలలో ప్రధానంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించను న్నారని చెప్పారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి హాజరైతారని ఆయన చెప్పారు. ఈ మహాసభలలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి టి.గురవయ్య, మండల కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల బాధ్యులు నవాబు, పద్మ, జ్యోతి, విజయ్, కరుణశ్రీ పాల్గొన్నారు.

## మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా మాదాసు వెంకన్న ఎన్నిక

నేలకొండపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):



మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా మాదాసు వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ మేరకు శుక్రవారం నేలకొండపల్లి నందు జరిగిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఆసంఘం నాయకులు చెప్పారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా మాదాసు వెంకన్న ఎన్నిక కావడం పట్ల పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం ప్రకటించారు.

## ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి....

కామేపల్లి, (ప్రభాతవార్త):

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని దళిత సంఘాల సమాఖ్య (ఎడిఎస్ఎస్) జిల్లా అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులురాయబరపు కవిరాజు కోరారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వర్గీకరణపై అభిప్రాయ సేకరణ తీసుకునేందుకు వచ్చిన ఏకసభ్య కమిటీ చైర్మన్ షమీమ్ అక్తర్‌ను గురువారం కలిసివిన్నవించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న దళిత కులాలకు రాజ్యాంగ హక్కులు హరించబడుతున్న దానిపై కమిషన్ వేయాలని ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు గోదావరి లోయ, అటవీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ఏజెన్సీ దళితుల కుటుంబాల జీవన స్థితిగతులపై కమిషన్ వేసి అధ్యయనం చేసి మైదానప్రాంత మాదిగలకు సమాన అవకాశాలు కల్పించా లని కోరారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులు మైదాన, పట్టణ ప్రాంతాల నుంచి వలస వచ్చినవారు కాదని, నాటి నుంచి నేటి వరకు గిరిజనులతో, ఆదివాసులతో మమేకమై జీవిస్తున్నామని కొన్ని చట్టాల వల్ల మా మధ్య తీవ్ర అంతరాయం ఏర్పడిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులను గిరిజనేతరులుగా అభివర్ణిస్తున్నారని రోజు వారి కూలీ వృత్తి చేసుకొని దయనీయ స్థితిలో బ్రతుకీడిస్తున్నామని, ఓటు హక్కు వినియోగించుకునే యంత్రాలుగా మమ్మల్ని పాలకులు చూస్తున్నా రన్నారు.వందల ఏళ్లుగా ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నప్పటికీ కాందిశీకులు గా జీవిస్తున్న పరిస్థితి ఉందన్నారు.మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న దళితుల మధ్య జీవనస్థితిగతులతో కూడా తీవ్ర వ్యత్యాసం ఉందన్నారు. వారసత్వంగా వస్తున్న వ్యవసాయ భూములకు కానీ, 70ఏళ్లకు పైగా పోడు భూములలో సేద్యం చేస్తున్న భూములకు కానీ, నివాసం ఉంటున్న ఇంటి స్థలాలకు గానీ, ఎటువంటి హక్కులు కల్పించబడడం లేదన్నారు.

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కార్యక్రమాలతో అధికారులు ప్రజల గుండెల్లో నిలవాలి

## పంచాయతీ ,ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల

*దమ్మపేట, ఏజెన్సీ, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో నే అశ్వరావుపేట నియోజకవర్గన్ని అభివృద్ధి చేశానని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లిపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం, గ్రామస్తులు స్వయంగా నిర్మించుకున్న ప్రాథమిక పాఠశాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వ రావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుమ్మల ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నుండి మీ అందరూ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశానని తాను ఎమ్మెల్యేగా పనిచేసే నాటికి ఈ ప్రాంతంలో సరైన రోడ్డు మార్గం లేదు అన్నారు.ఈ గడ్డమీద పుట్టినందుకు అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఆనాడు అశ్వరావుపేట నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన కాలంలో ప్రతి మారుమూల గ్రామానికి రోడ్లు, తాగు నీరు, ట్యాంకులు, ప్రతి ఇంటికి మంచి నీరు అందేలా చర్యలు తీసుకున్నానని , వాటితోపాటు జూనియర్, డిగ్రీ, కళాశాలలు,గిరిజన పాఠశాలలో తో పాటు ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పించానన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అశ్వరావుపేట నియోజకవర్గన్ని అభివృద్ధి చేశానన్నారు. తన 47 ఏళ్ల రాజకీయ జీవితంలో తనతో పాటే ఆలపాటి రామచంద్ర ప్రసాద్ వెన్నంటే ఉన్నాడని, తను కూడా ఎప్పుడు తమ గ్రామ అభివృద్ధి కోసం పరితపించే వారిని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులతో కలిసి ప్రాథమిక పాఠశాల నిర్మించడమే కాక, ఆదాయ వనరుల కోసం కొబ్బరి చెట్లు నాటి వాటి మీద వచ్చే ఆదాయంతో ఎకరం పామాయిల్ తోట వేసి ఆ వచ్చిన సొమ్మును గ్రామ అభివృద్ధికి కృషి చేయడం అనేది అభినందినీయమన్నారు. అల్లిపల్లి గ్రామంలో లాగే ప్రతి గ్రామంలో గ్రామస్తులు తమ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మీ అందరి ఆశీర్వాదంతో తను చేసిన అభివృద్ధికి మంత్రి పదవులు దక్కాయని, అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలన్నదే తన ఆశయం అన్నారు. ఈ ప్రాంతంలో అన్ని నియోజకవర్గాల ప్రజలు జీవిస్తున్నారని, గిరిజన భూముల్లో గిరిజనుల వ్యవసాయం చేసుకోవాలని గిరిజనేతరులు సాగు చేయడానికి వీలు లేదని ఇక్కడి రైతులు ఎవరు భూముల్లో వారే సాగు చేసుకుంటున్నారని వారికి హక్కు కల్పించాల్సిన అవసరం అధికారులకు ఉందని అధికారులు కూడా ప్రజా సేవ చేసి ప్రజల గుండెల్లో నిలవాలని ఆయన కోరారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా పామాయిల్ సాగు చేస్తున్నారని,ఈ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతమని ఇక్కడ ప్రతి గిరిజన కుటుంబం నుంచి ఒక్కరినైనా చదువుకునే విధంగా ప్రోత్సహించాలని చదువుకోవడం వలన ఆ కుటుంబ ఆర్థిక స్థితిగతులు మార్పు చెందుతాయని తెలిపారు. ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ నియోజకవర్గానికి సుమారు రు : 25 కోట్ల 66 లక్షల నిధులు మంజూరు చేశామని, అన్ని పనులను వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తామని ,దమ్మపేట మండలానికి దమ్మపేట సెంట్రల్ లైటింగ్ తో పాటు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, పంచాయతీరాజ్ శాఖ అధికారి కాశయ్య, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్, రాష్ట్ర పామ్ ఆయిల్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్,సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, రావు గంగాధర్ రావు, ఎర్ర వసంతం, కాస గాని ప్రసాద్, రాధయ్య, ఎల్లిన మురళి, శ్రీరాముల ప్రసాద్, చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, తదితర కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# నేడు ,రేపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన...

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*

.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శని, ఆదివారాల్లో మధిర నియోజకవర్గంలో పర్యటిస్తారు. శనివారం ఉదయం 11:40 గంటల నుంచి మధ్యాహ్నం 02: 20 గంటల వరకు బోనకల్ లోని బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను తెలుసుకుంటారు. అదేవిధంగా విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భోజనం చేస్తారు. దీనికి ముందు ఉదయం 9:20 గంటలకు చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చేరుకొని ఇటీవల పితృ వియోగం పొందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలకు బోనకల్ మండలం ముసికుంట్ల గ్రామానికి చేరుకొని ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డును ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2:30 గంటలకు 19.45 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డుకు శాంతినిలయం వద్ద శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు రావినూతల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు గోవిందపురం గ్రామానికి చేరుకొని ఐదు రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 5:15 గంటలకు జానకిపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6 గంటలకు రాపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ఎన్ఆర్ఈజీఎస్ రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6:45 గంటలకు రంపిమల్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ,అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే బస చేస్తారు. ..

15న ఎర్రుపాలెం మండలంలో డిప్యూటీ సీఎం పర్యటన..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో పర్యటిస్తారు. జమలాపురం గ్రామంలో ఆర్ అండ్ బి రహదారి పక్కన నిర్మించనున్న ఫుట్ పాత్, డ్రైన్స్ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ముదిగొండ మండలం వి.వి కిష్టాపురం గ్రామానికి చేరుకుని ఉదయం 11:30 గంటలకు మట్టా బాబురామ్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరవుతారు. ఆ తర్వాత హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు.

# మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడిన మరో 29 మంది

## -జరిమానా, జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలనే మహోన్నత లక్ష్యంలో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ మందుబాబులపై ఉక్కుపాదం మోపుతున్నారు. విస్తృతంగా పట్టణ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వారిని అదుపులోకి తీసుకుని జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తున్నారు. ఈ తరుణంలో తాజాగా 29 మందిని న్యాయస్థానం ముందు హాజరు పరచగా న్యాయమూర్తి వి.శివనాయక్ 21 మందికి జరిమానా, ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, రూ.3వేల జరిమానా విధించారు. జరిమానా కట్టని యెడల మరో ఏడు రోజులు జైలు శిక్ష ఉంటుందని జడ్జి తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ ... యువత మత్తుకు, మద్యానికి బానిసలు కావద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ఎదురుగా వచ్చే అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారని అన్నారు. కావున మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# చెరువును మింగిన "ఘనులు" దొంగ పట్టాలి ఇచ్చిన అధికారులు

*సత్తుపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త*

రెవెన్యూ అధికారులు అండదండలతో ఏకంగా చెరువునే మింగేసినఘనులు తీరు పలువురిని ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. ఆ చెరువు రెవెన్యూ లెక్కల ప్రకారం గా 36 ఎకరాలు పూర్వం నుండి వస్తుంది, నేడు అధికారులు అండదండలతో ఏకంగా 35 ఎకరాలు అక్రమార్కులు మింగేసి ఇప్పుడు కేవలం 5 ఎకరాలు విస్తీర్ణంలో మాత్రమే ఆ చెరువు దర్శనం ఇస్తుంది. ఈ చెరువు ని ఆక్రమించుకొని సాగు చేస్తున్న రైతులు సరిహద్దుల్లోని ఆంధ్ర ప్రాంతానికి చెందిన చింతంపల్లి గ్రామానికి చెందిన రైతులు కావడంతో ఈ ప్రాంతానికి చెందిన రైతులు తీవ్ర ఆరోపణలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సర్వే నెంబరు 133 లో 36 ఎకరాల వేనుకకుంట విస్తీర్ణంతో ఉండగా గతంలో పనిచేసిన తాసిల్దార్ కాసులకు కక్కుర్తి పడి ఏకంగా ఆంధ్ర రాష్ట్రంలోని చింతంపల్లి గ్రామానికి చెందిన రైతులకు సర్వే నెంబరు 133 బై నెంబర్తో పాస్ పుస్తకాలు ఇచ్చి నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సత్తుపల్లి మండలం పాకలగూడెం పంచాయతీలోని సత్యనారాయణపురం గ్రామ సమీపంలో వెనుక కుంట చెరువు పూర్వం నుంచి 35 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా దీని కింద దాదాపు 500 ఎకరాలు పైగా భూ విస్తీర్ణంలో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. రెవెన్యూ అధికారి కాసులు కక్కుర్తి పడి అక్రమార్గంలో దొంగ పట్టాలు రైతులకు ఇవ్వటంతో కేవలం చెరువు స్వరూపం 5 ఎకరాలు ఉండటంతో ఆయకట్టు కింద ఉన్న పొలాలు సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఆక్రమాలకు గురైన చెరువు తీరు పై రేపటి సంచికలో మరిన్ని వివరాలు ప్రసరించ డం జరుగుతుంది.

**ఐ బి డి ఈ వివరణ :** మండల పరిధిలోని పాకలగూడం పంచాయతీలోని సత్యనారా యణపురం గ్రామ సమీప వెనుక కుంట చెరువు ఆక్రమణల గురించి ఐ బి డి ఈ మరియన్న వివరణ అడగ్గా చెరువు విస్తీర్ణం 36 ఎకరాలని రెవిన్యూ ఇరిగేషన్ జాయింట్ సర్వేకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఆయన అన్నారు.



## కారేపల్లి సిఐను అభినందించిన సిపి



*కారేపల్లి: డిసెంబర్ 13 ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నవంబర్ 27న జరిగిన జంట హత్యల కేసులో చాకచక్యంగా వ్యవహరించి, మర్డర్ మిస్టరీని త్వరగా ఛేదించినందుకు గాను, కారేపల్లి సిఐ బి. తిరుపతిరెడ్డిని, శుక్రవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కమిషనర్ కార్యాలయంలో మెమొంటో అందించి, అభినందించారు. నేల కొండపల్లిలో వృద్ధ దంపతులను గుర్తు తెలియని వ్యక్తులు నవంబర్ 26 రాత్రి హత్య చేసిన విషయం విదితమే. ఈ కేసును ఛేదించడానికి కారేపల్లి సిఐ బి. తిరుపతి రెడ్డి, ఎంతో కృషిచేసి, వారిని పట్టుకున్నందుకుగాను ఆయనను అభినందిస్తూ, సిపి మెమోంటోను అందజేశారు

## ఆర్థిక పరిస్థితి బాగుచేస్తూ ప్రతి హామీ అమలుకు కృషి: పొంగులేటి

*ప్రభాత వార్త :ఖమ్మం రూరల్,*



తిరుమలాయపాలెం మండలాల్లో పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, సైన్స్ ల్యాబ్ కు శంకుస్థాపన, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి రాష్ట్రంలో గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసం నుంచి ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, సైన్స్ ల్యాబ్ కు శంకుస్థాపనలు, తిరుమలాయపాలెం మండలం లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఖమ్మం రూరల్ మండలంలో మొదట ఉదయం పర్యటించి కొండాపురం గ్రామంలో 18.5 లక్షలతో, గొల్ల గూడెం గ్రామంలో 20 లక్షలతో, ఏదులాపురం గ్రామంలో 48 లక్షలతో, ఏదులాపురం గ్రామ పంచాయతీ లో 20.50 లక్షలతో, పెద్ద తండ గ్రామ పంచాయితీలో 49 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మధ్యాహ్నం తిరుమలాయ



పాలెం మండలంలో పర్యటించి కొక్కిరేణి గ్రామంలో పిఎంశ్రీ నిధులు 13.5 లక్షలతో ఏర్పాటు చేయనున్న సైన్స్ ల్యాబ్ కు, 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, తిరుమలాయ పాలెం మండలానికి చెందిన 54 మందికి ఒక్కొక్కరికి ఒక లక్షా 116 రూపాయల చొప్పున లబ్దిదారులకు మొత్తం 54 లక్షల 6 వేల 264 రూపాయ ల కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. అనంతరం బీరోలు గ్రామంలో 30 లక్షలతో, బచ్చోడు తండాలో 20 లక్షలతో, బచ్చోడు గ్రామంలో 30 లక్షలతో, హుస్నాబాద్ గ్రామంలో 25 లక్షలతో, సుబ్లేడు గ్రామంలో 30.50 లక్షలతో, పాతర్లపాడు గ్రామంలో 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

## పూజల శివకృష్ణకు ఘన సన్మానం



*కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీలో ఇటీవల పిహెచ్‌డి సాధించిన మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన పూజల శివకృష్ణను రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్థానిక షిర్డీ సాయిబాబా మందిరంలో జరిగిన పడిపూజలో పాల్గొన్న శివకృష్ణ పీహెచ్‌డీ సాధించిన విషయాన్ని తెలుసుకున్న గోపాల్‌రెడ్డి అతన్ని సన్మానించి అభినందనలు తెలిపారు. మునుముందు అనేక ఉన్నత చదువులు చదివి కామేపల్లికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర నాగార్జున్, మొండ్రు పుల్లయ్య గురుస్వామి, ఆరుద్ర బ్రహ్మం గురుస్వామి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ అజ్మీర రామదాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, భూక్యా శ్రీనునాయక్, భూక్యా సీతారాములు, అజ్మీర పాప్యానాయక్, భూక్యా సుమన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

కామేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంఈవో జి.వెంకట్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం నిర్వహణ, సిబ్బంది పనితీరు, మెనూ అమలు, సదుపాయాలు, సమస్యలను వారు బాలికలు, ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య, బాబురావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో డిప్యూటీ సీఎం బట్టి పర్యటన .. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన లు

*బోనకల్, ప్రభాతవార్త,,*

నేడు అనగా శనివారం మండలంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటించనున్నారు. పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ముందుగా మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చేరుకొని ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోడ్డును ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు 19.45 లక్షల రూపాయలతో మంజూరైన ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోడ్డుకు రైతు వేదిక వద్ద శంకుస్థాపన చేస్తారు. అనంతరం గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకుంటారు. ఆ తర్వాత గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు రావినూతల గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. 3.30 గంటలకు గోవిందపురం గ్రామానికి చేరుకొని ఐదు రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 5.15 గంటలకు జానకిపురం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6 గంటలకు మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, ఎన్‌ఆర్‌ఈజీఎస్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6 గంటల 45 నిమిషాలకు మధిర మండల పరిధిలోని రొంపిమల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆ తర్వాత మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడ బస చేస్తారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్...

### - లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ పన్డ్ కేసులు, భూతగాదాలుకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, కొట్టుకున్న కేసులు , సైబర్ క్రైమ్ కేసులు ఈ లోకదాలత్‌లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఈ నెల 16న సీఎం కప్ కు బాక్సింగ్ జట్లు ఎంపికలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

ఈనెల 16న ప్రగతి మైదానంలో సీఎం కప్ బాక్సింగ్ జట్టు ఎంపికలను ఎనిమిది గంటల 30 నిమిషాలకు హాజరు కావలెను. జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సీనియర్ మెన్ ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు 27 నుండి జనవరి 2 వరకు ఎల్బీ స్టేడియంలో స్టేట్ మీట్ జరగబడును ఆసక్తిగల అభ్యర్థులు 8 గంటలకు చేరుకోవలెను భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ సెక్రెటరీ మాట్టపర్తి రమేష్ ఈ ప్రకటనలు ద్వారా తెలియడం జరిగినది. వివరముల కొరకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ మరియు హెడ్ కోచ్ సత్యబాబు9299903203 శ్రీని వాసు 8039378886 సంప్రదించవలెను ఈ సెలెక్షన్స్ జిల్లా క్రీడల అధికారి పరంధామరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొత్తగూడెం అగ్రస్థానంలో నిలవాలి

### - నాణ్యతతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి

### - జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్) ఎస్‌డి.ఎం.సుభానీ

*రుద్రంపూర్, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థకు ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి ని చేరుకోవడంలో కొత్తగూడెం ఏరియా ముఖ్య పాత్ర పోషించాలని జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్) ఎస్‌డి. ఎం. సుభానీ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియాలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా సత్తుపల్లి లోని జేవీఆర్ ఓపెన్ కాస్టు ప్రాజెక్టు అధికారులతో మాట్లాడిన అనంతరం జేవీఆర్ సీహెచ్‌పీకి వెళ్లారు. బొగ్గు రవాణా తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలని సూచించారు. అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులతో మాట్లాడుతూ... బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. వచ్చే వేసవిలో బొగ్గు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని థర్మల్ కేంద్రాలకు కొరత లేకుండా బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలన్నారు. ప్రత్యేకంగా బొగ్గు రవాణాలో ఏ సమస్యలు లేకుండా చూసుకోవాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. మరింత పకడ్బందీగా పర్యావరణ హిత చర్యలు అమలు తెలుపుతూ నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైల్వే వ్యాగన్ల ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా అను ఆయన అధికారులతో సమీక్షించారు. ఆర్థిక సంవత్సరం లో ఇంకా మిగిలి ఉన్న 100 రోజుల కాలంలో మరింత పకడ్బందీగా బొగ్గు రవాణా లక్ష్యాలను జరపాలని చూపించారు. అలాగే కొత్తగూడెంలోని కిష్టారం ఓపెన్ కాస్టు ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి బొగ్గు ఉత్పత్తి కార్యకలాపాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు, డీజిఎం (ఈఅండ్ఎం) జే.వి.ఆర్ సి హెచ్.పి కే.సోమశేఖర రావు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

-----------------------------------------------------

## ఈ నెల 18న వెల్‌బేబీ షో పోటీలు

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*



సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 18న మణుగూరు ఏరియాలో సింగరేణి కుటుంబాల చిన్నారులకు వెల్‌బేబీ షో పోటీలు నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 18న ఉదయం 10 గంటల నుంచి పీవీకాలనీలోని సింగరేణి ఏరియా ఆస్పత్రి నందు సింగరేణి ఉద్యోగుల చిన్నారులకు వెల్‌బేబీ షో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 1 నుంచి 5సంవత్సరాలు కలిగి ఉండాలని, పోటీల్లో పాల్గొనే పిల్లలతో పాటు తల్లిదండ్రులు, వారి డేట్‌ఆఫ్‌బర్త్, ఇమ్యూనైజేషన్ వివరాలను, సింగరేణి ఉద్యోగి తప్పనిసరిగా తన గుర్తింపుకార్డును తీసుకొని రావాలని తెలిపారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

**- మణుగూరు ఏరియా మల్టీడిపార్ట్‌మెంట్ టీమ్ కన్వీనర్ డి.శ్యాంసుందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*



సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులందరూ అంకితభావంతో తమ విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా మల్టీడిపార్ట్‌మెంట్ టీమ్ కన్వీనర్ డి.శ్యాంసుందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-4 గనిలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికి పాల్పడాలని అన్నారు. సింగరేణి కార్మికులు, అధికారులు అనే తేడా లేకుండా సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలన్నారు. తొలుత ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, కంపెనీ ముందున్న సవాళ్లు తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో టి.లక్ష్మిపతిగౌడ్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, పర్సనల్ ఆఫీసర్ ఓంకార్‌బాపు, ఎస్ఈ(ఐఈడీ) శ్రీనివాస్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) చంద్రకిరణ్, బి.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**- మణుగూరు తహశీల్దార్‌కు సీఐటీయూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*

హమాలీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలని కోరుతూ మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు, సీపీఎం నాయకులు కొడిశాల రాములు, శ్రీను, రమేష్, కొప్పుల చిన్నా, అంజి, సోమిరెడ్డి, సాంబయ్య, సర్వయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు ఇచ్చిన అన్నిహామీలు అమలుచేయాలి

**- మణుగూరు-ఏటూరునాగారం రోడ్డుకు మరమ్మత్తులు చేయాలి**

**- మణుగూరు పట్టణ బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్ కుంటా లక్ష్మణ్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*



రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్నిహామీలు అమలుచేయాలని మణుగూరు పట్టణ బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్ కుంటా లక్ష్మణ్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వం హామీలు అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, అనేక గ్రామాలలో వీధిలైట్లు కూడా సరిగా లేవన్నారు. మణుగూరు-ఏటూరునాగారం రహదారి అధ్వాన్నంగా తయారైందని, ఎక్కడికక్కడ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని వెంటనే మరమ్మత్తులు చేయాలని అన్నారు. మణుగూరు నుంచి బీటీపీఎస్ వరకు వెళ్లే రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అయినప్పటికీ అధికారులు స్పందించడం లేదన్నారు. తక్షణమే రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కోకన్వీనర్ నూకారపు రమేష్, మండల, పట్టణ నాయకులు వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, ఎడ్ల శ్రీను, యాదిగిరిగౌడ్, ప్రభుదాస్, రామకోటి, బి.రమేష్, జి.సృజన్, ఆవుల నర్సింహారావు, హర్ష, శ్రీను, చందర్ పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామాల్లో వైద్యశిబిరం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వలస ఆదివాసీ గ్రామాలైన బుగ్గ, ఖమ్మంతోగు, బుడుగులలో వైద్యశిబిరాలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ వైద్యశిబిరంలో ముగ్గురికి మలేరియా నిర్ధారణ చేయడం జరిగిందని, వారికి మలేరియా వైద్యం అందించినట్లు డాక్టర్ శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, ఎస్‌యూవో వీరస్వామి, సూపర్వైజర్ అనసూయ, ఏఎన్ఎం సుజాత, హెల్త్‌అసిస్టెంట్ రాంప్రసాద్, కృష్ణ, వినయ్‌బాబు, దివ్యభారతి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరి పంచాక్షరయ్యను కలిసిన ఎమ్మెల్సీ తాతా మధు.

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 13,ప్రభాతవార్త:*

తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్యను ఎమ్మెల్సీ తాతా మధు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరవెండిలోని పంచాక్షరయ్య నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురు కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీష్, కామిరెడ్డి రామకొండారెడ్డి, తాళ్లూరి శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## కొండాపురం మైన్ ఉద్యోగుల శ్రమ అభినందనీయం

**- సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్13 :*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం అండర్‌గ్రౌడ్ మైన్‌లో పనిచేసే ఉద్యోగులు, రెస్క్యూ టీమ్ శ్రమ అభినందనీయమని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం కొండాపురం అండర్‌గ్రౌండ్ మైన్‌ను సందర్శించి పరిశీలించారు. అండర్‌గ్రౌండ్‌మైన్‌లో అకస్మాత్తుగా వచ్చిన నీటివలన ఎలాంటి ప్రమాదం జరగకుండా యంత్రాలను, ఉద్యోగులను యాజమాన్యం సురక్షిత ప్రాంతానికి తరలించిందని, కష్టంతో నష్టాన్ని నివారించిన సింగరేణి రెస్క్యూ టీమ్, గని ఉద్యోగుల శ్రమ ప్రశంసనీయమన్నారు. ఈ నెల 7న గనిలోకి ఊహించని విధంగా నీరు చేయడంతో ఏరియా అధికారులు ఎంతో అప్రమత్తతతో ప్రత్యేక పంపులను ఏర్పాటుచేసి యుద్ధప్రాతిపధికన నీటిని బయటికి పంపుతున్నారని, ఎప్పటికప్పుడు ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి జిమ్మిడి మల్లేష్, ఉపాధ్యక్షులు శనిగారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ వైద్యశాల ఏర్పాటుకు కృషి

**కనీస వేతన మండల నియామక సభ్యులు**

**ఐఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి**

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 13,ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లో ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి రెడ్డి నివాసంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశం లో యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న తనని గుర్తుపెట్టుకుని తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రెవిన్ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు కి,జాతీయ అధ్యక్షులు కి, కనీస వేతనాల సలహా మండలి అధ్యక్షుడు జన ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోలేదని కనీసం ఒక్క జీవో కూడా విడుదల చేయకుండా వాళ్ళకి అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో లో మూడుసార్లు జీవో పెంచి కార్మికులకు అండగా నిలిచిందని మరొకసారి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీతోనే మళ్లీ బి.వీ సాధ్యపడుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 9 ఏళ్ల వరకు కనీస వేతనాల సలహా మండలి కమిటీని వేయలేదని ,కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే కమిటీని వేసి జీవో విడుదల చేయడం సిద్ధంగా ఉందని అన్నారు. తన నియామకాన్ని చాలెంజిగా తీసుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంట్రాక్ట్ కార్మికుల చిరకాల వాంఛ అయిన ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు, జీతాల పెరుగుదలపై సాధ్యమైనంత జీవోలు తీసుకురావడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ అధ్యక్షులు గోనే రామారావు, అయిింది రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీ మారం వెంకటేశ్వర్ రెడ్డి, ఐ ఎన్ టి సి భద్రాద్రి కొత్తగూడెం యూత్ జిల్లా అధ్యక్షులు శ్రీ పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎం ఆర్ ఎస్ బి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ తాత మధు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణానికి చెందిన అడుసుమిల్లి జగదీష్ మామయ్య తూము వెంకటేశ్వరరావు ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ తాత మధు శుక్రవారం జగదీష్‌ను పరామర్శించారు. తూము వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు తన సంతాప సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ,మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ , కొల్లం జయ ప్రేమ్ కుమార్, కోలా రాజు,గుంజ ఏడుకొండలు, వల్లూరుపల్లి వంశీకృష్ణ, రామకొండ రెడ్డి,మల్లెల రవిచంద్ర, ఖమ్మం జిల్లా పార్టీ నాయకులు బెల్లం వేణు, శ్రీనివాసరావు ,సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, యువ నాయకులు బద్ది బాబి, డానియల్ ప్రదీప్, నాయకులు అంబటి కర్ర కృష్ణ, తెలుగుదేశం నాయకులు కొడాలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## పోలింగ్ బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేస్తాం

*-బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్*

*భద్రాచలం టౌన్, 13 డిసెంబర్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని బీజేపీ రాష్ట్ర నేత కుంజా ధర్మా నివాసం వద్ద భద్రాచలం మండల బిజెపి అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్రావు అధ్యక్షతన భద్రాచలం నియోజకవర్గస్థాయి బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన పోలింగ్ బూత్ అధ్యక్షులను పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ మాట్లాడుతూ.... కేవలం సంవత్సర కాలంలోనే మన తెలంగాణలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన నిరంకుశత్వ, నియంతృత్వ విధానాలతో తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నదని, అలానే గత బిఆర్ఎస్ పార్టీని కూడా నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ



ప్రజలు లేరని, కావునా రానున్నది బిజెపి ప్రభుత్వమేనని, అందుకు ఇప్పటినుంచే బిజెపి కార్యకర్తలు పోలింగ్ బూత్ స్థాయి నుండి పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అంతర్గత ఎన్నికల రిటర్నింగ్ అధికారి భరత్ గౌడ్, జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ రాజేష్, బిజెపి జిల్లా క్రియాశీలక సభ్యత్వం ఇంచార్జ్ కొదమసింహం పాండురంగచార్యులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ట్రిపుల్ఎక్స్ చక్రవర్తి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ్, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో ఎలక్షన్ కమీషనర్ సుదర్శన్‌రెడ్డి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని శుక్రవారం ఎలక్షన్ కమీషనర్ సుదర్శన్‌రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. భద్రాచలం వద్దకు చేరుకున్న వెంటనే ఆర్డీవో కే.దామోదర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఎలక్షన్ కమీషనర్‌కు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా సుదర్శన్‌రెడ్డి బలపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శ్రీస్వామి వారి కళ్యాణ అక్షతలు, మహాలడ్డూ ప్రసాదం, స్వామి వారి మెమోంటో బహూకరించారు.



## మార్పు కావాలంటే ఐ ఎన్ టి యు సి రావాలి

*-కార్మిక లోకమంతా ఐఎన్టియుసి వైపే*

*-మినిమం వేస్ బోర్డు సభ్యులుగా యారం పిచ్చిరెడ్డి నియామకం పట్ల హర్షం*

*-13 వేతన ఒప్పందాలలో ఐఎన్టీయూసీ చేసిన వేతన ఒప్పందాల వలనే కార్మికులకు లాభం*

*బూర్గంపహాడ్, డిసెంబర్ 13,ప్రభాతవార్త:*

మార్పు కావాలంటే ఐ ఎన్ టి సి రావాలి అని కార్మిక లోకం అంతా ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి, ఐ టి సి ఐఎన్టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు అన్నారు. ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మినిమం వేస్ బోర్డు సభ్యులుగా నియమించినందుకు ఐఎన్టీయూసీ కార్యాలయంలో శుక్రవారం అభినందన సభ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర వేజ్ బోర్డు సభ్యులుగా సారపాకలోని ఐటిసి పిఎస్పీడీ లో పనిచేసే కార్మికునికి ఇవ్వడం సంతోషంగా ఉందని , ఐఎన్టీయూసీ లో గత 28 సంవత్సరాలుగా కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతూ ప్రస్తుతం ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చి రెడ్డి నీ వెజ్ బోర్డ్ సభ్యులుగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు జనక ప్రసాద్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత కార్మికులను ఐక్యం చేయాలని వారి సమస్యల పరిష్కారానికి ఈ సంఘం ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాల కార్మిక సంఘాల నాయకులను సభ్యులుగా తీసుకున్నారని కార్మికుల వేతన ఒప్పందానికి ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఈ బోర్డు దోహదపడుతుందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో ఐఎన్టీయూసీ గెలుపు ఖాయమని తెలిపారు. ఐటీసీలో గత 13 వేతన ఒప్పందాలలో ఐఎన్టీయూసీ మిత్ర పక్షాలు చేసిన వేతన ఒప్పందాలు దీర్ఘకాలికంగా కార్మికులకు ఉపయోగపడుతున్నాయని గుర్తు చేశారు.




ఐఎన్టీయూసీ మిత్రపక్షల ఆధ్వర్యంలో చేపట్టిన వేతన ఒప్పందాలలో కాలనీల ఏర్పాటు, వేతన పెరుగుదల, మెడికల్ చార్జీల పెంపు ,వంటివి కార్మికులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఏ వేతన ఒప్పందాలలో ను టిఎన్టియుసి కనీసం కార్మికులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే ఏ ఒక్క పని చేయలేదని విమర్శించారు. కార్మికులకు ఐఎన్టీయూసీ మాత్రమే న్యాయం చేయగలరని కార్మిక లోకమంతా తమ వైపే ఉన్నారని ఈసారి ఎన్నికలలో తమదే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు ఎస్వీబీ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పబ్లిసిటీ కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## దాసాంజనేయస్వామి వారి ఆలయంలో సామూహిక హనుమత్ వ్రతాలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని తాతగుడి సెంటర్‌లో గల శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం హనుమద్ వ్రతలు వైభవంగా నిర్వహించారు. అనేక మంది మహిళలు వ్రతంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు మాట్లాడుతూ .. మార్గశిర మాసంలో వచ్చే శుద్ధ త్రయోదశి రోజున హనుమత్ వ్రతాలు ఆచరిస్తారని, మృగశిర నక్షత్రం హనుమంతుని కి ఇష్టమైనదని భక్త సులభుడైనాహనుమంతుని అనుగ్రహం పొందటానికి పూజించి హనుమంతుని శక్తీ స్వరూపమైన సువార్చలా దేవుని పంప నదిని కలశంలోకి ఆవాహన చేసి పూజించి హనుమత్ కథలని భక్తి శ్రద్దలతో శ్రవణం చేసి హనుమత్ ప్రసాదాన్ని స్వీకరిస్తారని తెలిపారు. తదుపరి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అనేక మంది మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## ట్రైబల్‌మ్యూజియాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

*-ముక్కోటి ఏకాదశి లోపు పనులు పూర్తి చేయాలి*

*-ఐటిడిఏ పీవో బీ.రాహుల్*

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ముక్కోటి ఏకాదశి దగ్గర పడుతున్నందున ఆదివాసి గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను పర్యాటకులు ఆకర్షించే విధంగా అన్ని హంగులతో సిద్ధం చేయడానికి జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రస్తుతం మ్యూజియంలో ఉన్న సాంప్రదాయకమైన కల్చర్ కు సంబంధించిన సామానులు తెగల వారిగా సర్దుబాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు రాత్రి ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆరు ట్రైబల్ మ్యూజియంలకు డిజైనింగ్ చేసిన ట్రైబల్ మ్యూజియం డైరెక్టర్తో సందర్శించి మ్యూజియంలో వివిధ ఆదివాసి తెగల కల్చర్ కు సంబంధించిన సామానుల గురించి వ్రార్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన వాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలోని పాత తరం గిరిజనులకు సంబంధించిన సాంప్రదాయం బద్ధమైన వస్తువులు సేకరించి ఈ మ్యూజియమును అభివృద్ధి పరచడానికి పర్యాటక శాఖ అనుమతి ఇచ్చినందున ఈ మ్యూజియంను పాతతరం ఇండ్ల నిర్మాణం మరియు గుడిసెలు, వారి యొక్క కల్చర్, ఆదివాసి వంటకాలు టూరిస్టులకు కనువిందు కలిగేలా తయారు చేస్తున్నామని, అందుకు ఈ మ్యూజియంను చూపరులకు ఆకర్షించే విధంగా డిజైనింగ్ రూపొందించాలని ఆయన అన్నారు. గిరిజన



సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా నేటితరం గిరిజన యువతరానికి తెలియజేయడం కోసం మరియు ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఖండాంతరాలకు వ్యాపించడానికి ఈ మ్యూజియం నెలకొల్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ట్రైబల్ మ్యూజియం డైరెక్టర్ సత్యనారాయణ, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.